FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :154 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శనివారం- 24 - జనవరి - 2026

# శ్రీవారికి భారీ విరాళాలు.. ఒకే రోజు కోట్లలో కానుకలు



**పీఎల్ఆర్ కన్స్ట్రక్షన్స్ సంస్థ నుంచి రూ.2.50 కోట్ల విరాళం**

**మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా రూ.44 లక్షలు విరాళం**

**టీటీడీలోని వివిధ ట్రస్టులకు ఈ విరాళాలను కేటాయింపు**

తిరుపతి : తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళాలు అందాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ, అలాగే ఓ విద్యాసంస్థల అధినేత వేర్వేరుగా స్వామివారికి కోట్లాది రూపాయలను కానుకగా సమర్పించారు. ఈ విరాళాలను టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ సేవా ట్రస్టులకు కేటాయించారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ, టీటీడీ ట్రస్టులకు మొత్తం రూ. 2.50 కోట్లు విరాళంగా ఇచ్చింది. సంస్థ ప్రతినిధి రాజగోపాలరాజు, శ్రీవారి ఆలయంలోని మిగతా..2లో

# సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారు



**సిట్ విచారణ సీరియల్‌లా సాగుతోందని ఎద్దేవా**

**సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని ఆగ్రహం**

**కేసీఆర్ దారుణాలతో కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని విమర్శ**

**కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం లేదని వ్యాఖ్య**

హైదరాబాద్: సిరిసిల్లను కేంద్రంగా చేసుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్రమంగా ఫోన్లను ట్యాపింగ్ చేయించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్ మాదిరిగా సాగుతోందని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన దారుణాల వల్ల కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## అందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు..
## సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్



2

- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు.
- లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారు అని ప్రశ్నించారు.

హైదరాబాద్, జనవరి23 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మేడారం జాతరకు దక్షిణ
# మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లు

- ఈ నెల 28, 29 తేదీల్లో అందుబాటులో రైల్వే ప్రత్యేక సర్వీసులు
- వరంగల్, కాజీపేట స్టేషన్ల నుంచి ఆర్టీసీ భారీగా బస్సులు
- రైల్వే, ఆర్టీసీ సమన్వయంతో భక్తులకు సులభతర ప్రయాణం
- భక్తుల కోసం హనుమకొండ నుంచి హెలికాప్టర్ సేవలు కూడా



మిగతాది 2లో

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర తేదీలు సమీపించాయి. ఈ నెల 28న ప్రారంభం కానున్న ఈ మహోత్సవానికి కోట్లాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సమన్వయంతో

## జనగామలో మంత్రి సీతక్క
# పర్యటనలో ఉద్రిక్తత



2లో

- అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట
- కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించిన ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం

## గణతంత్ర వేడుకల్లో ‘ఆపరేషన్ సిందూర్‘
## శకటం కళ్లజోళ్లతో సెక్యూరిటీ



2

- భద్రత దృష్ట్యా ఈ సారి గణతంత్ర వేడుకల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగించనున్న పోలీసులు
- దీనివల్ల భౌతిక తనిఖీలు లేకుండానే, క్షణాల్లో నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకునే అవకాశం

ఢిల్లి : దేశ రాజధాని దిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఈసారి శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

## సమావేశానికి శశి థరూర్ డుమ్మా
## రాహుల్ గాంధీపై తీవ్ర అసంతృప్తే కారణమా

- కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం
- ఏఐసీసీ సమావేశానికి శశి థరూర్ గైర్హాజరు
- కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం



ఢిల్లి : కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం జరిగింది. కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ పార్టీ ఎంపీ శశి థరూర్ గైర్హాజయ్యారు. కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ నెల 19న కొచ్చిలో జరిగిన మహా పంచాయత్ కార్యక్రమానికి రాహుల్ గాంధీతో పాటు శశి థరూర్ హాజరయ్యారు. ఈ క్రమంలో వేదికపై ఇతర సీనియర్ నేతల పేర్లను ప్రస్తావించిన రాహుల్ గాంధీ, అదే వేదికపై ఉన్న శశి థరూర్ పేరును మాత్రం ప్రస్తావించలేదు. దీంతో పార్టీలో తగినంత గౌరవం లేదన్న భావనలో శశి థరూర్ ఉన్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. అందువల్లే కేరళ కాంగ్రెస్ నేతలతో ఏర్పాటు చేసిన ఏఐసీసీ సమావేశానికి శశి థరూర్ హాజరు కాలేదని పేర్కొన్నాయి. మిగతా..2లో

## డీఎంకేకు కౌంట్ డౌన్ ప్రారంభం- తమిళనాడులో
# ఎన్ డీఏ ప్రభుత్వ ఏర్పాటు పక్కా

- తమిళ ప్రజలు డీఎంకే, సీఎంసీలను కూల్చేందుకు నిర్ణయించుకున్నారు
- తమిళనాట బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం- మోదీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లి : తమిళనాడు ప్రజలు డీఎంకే, సీఎంసీలను కూల్చివేసేందుకు నిర్ణయించుకున్నారని, అక్కడ బీజేపీ-ఎన్ డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని మధురాంతకంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ విధంగా త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అధికార డీఎంకే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. డీఎంకే పాలనను విమర్శిస్తూ ‘సీఎంసీ‘ అనే సరికొత్త సంక్షిప్త పదాన్ని ఆయన ప్రయోగించారు. “తమిళనాడు డీఎంకే దుష్పరిపాలన నుంచి విముక్తి పొందాలని కోరుకుంటోంది. నిజానికి డీఎంకే అంటే జమీా (అవినీతి, మాఫియా, నేరాలను మిగతా..2లో

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్



2

- 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు
- ఈ-లాటరీ పద్ధతి ద్వారా ప్లాట్ల కేటాయింపు
- ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్ల కేటాయింపు

# రూ.కోట్ల బాండ్లు ఎలా వచ్చాయి?

- ఫోన్లు ట్యాపింగ్ చేసి బెదిరించారా?
- కేటీఆర్‌ను ప్రశ్నించిన సిట్ అధికారులు
- ట్యాపింగ్ జాబితా, బీఆర్ఎసకు వచ్చిన
- ఎలక్టోరల్ బాండ్లను ముందు పెట్టి ప్రశ్నలు
- అయ్యాయనే విషయం మీకు తెలుసా
- ఫోన్ నంబర్లు పంపిన ‘పెద్దాయన’ కేసీఆరేనా.. 7 గంటలపాటు విచారణ



హైదరాబాద్, జనవరి 23 : బీఆర్ఎసకు కోట్లాది రూపాయల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయి? పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి.. వారి కాల్ రికార్డుల ఆధారంగా బెదిరించి పార్టీకి బాండ్లు వచ్చేలా చేశారా? ఎన్నికల సమయంలో వార్‌రూమ్స్ పేరిట అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారు? ప్రైవేటు వ్యక్తి అయిన చానల్ ఎండీ శ్రవణ్‌రావు ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ ఎలా చేస్తారు? అనధికారికంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడటం, ఆ సమాచారం ఆధారంగా లబ్ధి పొందడం నేరమవుతుందని తెలియదా? ట్యాపింగ్ చేయాలంటూ ఫోన్ నంబర్లు పంపిన పెద్దాయన కేసీఆరేనా? అంటూ సిట్ అధికారులు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి శుక్రవారం విచారణకు హాజరైన కేటీఆర్‌ను వారు సుదీర్ఘంగా విచారించారు. ఉదయం 11 గంటలకు కేటీఆర్ సిట్ కార్యాలయానికి రాగా, సాయంత్రం 6 గంట ల దాకా సుమారు ఏడు గంటలపాటు ప్రశ్నించారు. అనంతరం.. అవసరమైతే మరోసారి విచారణకు రావా ల్సి ఉంటుందని చెప్పి పంపించివేశారు. విచారణలో భాగంగా సిట్ అధికారులు కేటీఆర్ వద్ద పలు అంశాలను ప్రస్తావించారు. విశ్వసనీయ సమాచారం ప్రకా రం.. ఫోన్ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్న విషయాలు, కాల్ రికార్డులను ఆధారంగా చేసుకుని, వాటిని ఆయుధంగా మలచుకుని పలువురు పారిశ్రామికవేత్తలను, సెలబ్రిటీలను బెదిరించి బీఆర్ఎస్‌కు కోట్లాది రూపాయల ఎలక్ట్రోరల్ బాండ్లు తెప్పించుకున్నారన్న విషయాలపై

## లోకేశ్‌కు పవన్ కల్యాణ్
# జన్మదిన శుభాకాంక్షలు



2లో

- లోకేశ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం
- పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా వ్యవస్థలో లోకేశ్ మార్పులను కొనియాడిన జనసేనాని
- ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పనకు లోకేశ్ చేస్తున్న కృషిపై పవన్ హర్షం

మొదటి పేజి తరువాయి

## రూ.కోట్ల బాండ్లు ఎలా వచ్చాయి

సిట్ ఎక్కువగా ఫోకస్ చేసింది. గతంలో రాధాకిషన్‌రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. తనకు కొన్ని ఫోన్ నంబర్లను నాటి పెద్దాయన ఆఫీసు నుంచి కాగితాల మీద రాసి పంపించేవారని, మరికొన్ని ఫోన్ నంబర్లను తమ సీపీ ద్వారా పంపించారని, వాటన్నింటినీ తాను ఎస్ఐబీకి పంపించి నిఘా పెట్టించేవాడినని రాధాకిషన్‌రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఫోన్ సంభాషణల రికార్డింగ్ ముగిసిన తర్వాత వాటిని నాటి పెద్దలకు ఇచ్చానని రాధాకిషన్‌రావు చెప్పిన నేపథ్యంలో, "ఆ ఫోన్ నంబర్లను మీరు ఇచ్చారా? పెద్దాయన అంటే ఎవరు? నాటి సీఎం కేసీఆరే పెద్దాయన కదా!" అంటూ కేటీఆర్‌ను సిట్ ప్రశ్నించినట్లు తెలిసింది.

శ్రీధర్‌రావు వాంగ్మూలం ఆధారంగా కూడా..

టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనను బెదిరించి, భయపెట్టి బీఆర్ఎసకు ఎలక్ట్రోరల్ బాండ్లు తీసుకున్నారం టూ సంధ్య కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు గతంలో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కూడా సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. టాస్క్‌ఫోర్స్ బృందాలను అడ్డం పెట్టుకుని 2023 ఎన్నికల సమయంలో, అంతకుముందు జరిగిన మునుగోడు ఉప ఎన్నిక సమయంలో పెద్ద ఎత్తున డబ్బు పట్టుకు న్న విషయాన్ని సిట్ అధికారులు తేదీలతో సహా కేటీఆర్‌కు చూపించి.. ఆ తర్వాత ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఎలక్ట్రోరల్ బాండ్లపై పలుమార్లు ప్రశ్నించినట్లు సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి నాటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆయన వద్ద పనిచేస్తున్న ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావుతో కేటీఆర్ పలుమార్లు వాట్సాప్, సిగ్నల్ చాట్ ద్వారా మాట్లాడిన వివరాలను బయటపెట్టి..

## లోకేశ్‌కు పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి కోసం లోకేశ్ పడుతున్న తపనను, ఆయన విజన్‌ను ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకున్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో లోకేశ్ తీసుకువస్తున్న వినూత్న మార్పులు భావి తరాలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పవన్ పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు లోకేశ్ వేస్తున్న అడుగులు అభినందనీయమన్నారు. కేవలం విద్యారంగమే కాకుండా, ఐటీ మంత్రిగా రాష్ట్రంలో దిగ్గజ సంస్థల స్థాపనకు లోకేశ్ చేస్తున్న కృషి యువతకు కొత్త ఆశలు చిగురింపజేస్తోందని కొనియాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా లోకేశ్ సిద్ధం చేసిన ప్రణాళికలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాయని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో లోకేశ్ నిరంతరం కొనసాగుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయనకు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో వీరిద్దరి మధ్య ఉన్న ఈ సాన్నిహిత్యం, పరస్పర గౌరవం రాష్ట్ర రాజకీయాల్లో ఒక సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.

## శ్రీవారికి భారీ విరాళాలు..
## ఒకే రోజు కోట్లలో కానుకలు

రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ విరాళంలో శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు, విద్యాదాన ట్రస్టుకు చెరో రూ.75 లక్షలు ఉన్నాయి. అలాగే బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, అన్నప్రసాదం, గో సంరక్షణ ట్రస్టులకు చెరో రూ.25 లక్షలు చొప్పున అందించినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ విరాళం అందించిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ భారీ విరాళం ప్రకటించారు. ఒకరోజు అన్నప్రసాద వితరణ కోసం ఆయన రూ. 44 లక్షలు అందించారు. నేడు మంత్రి లోకేశ్ పేరిట టీటీడీ అన్నప్రసాద కేంద్రంలో ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు.

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్

అమరావతి : రాజధాని అమరావతి ప్రాంత రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. అమరావతి ప్రాంత రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు జరగనుంది. గతంలో మాదిరిగానే ఈ-లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయించబోతున్నారు. దీనికి సంబంధించి సీఆర్డీఏ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈరోజు మొత్తం 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు 135 ప్లాట్లు కేటాయించనున్నారు. ఈ-లాటరీని ఈ రోజు ఉదయం 11 గంటలకు రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అలాగే, ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్లు ఇవ్వనున్నారు. అక్కడి 201 మంది రైతులకు మొత్తం 390 ప్లాట్లు కేటాయించనున్నారు. ఉండవల్లి రైతుల కోసం మధ్యాహ్నం 3 గంటలకు ఈ-లాటరీ నిర్వహిస్తారు. మరోవైపు, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు భవిష్యత్ అవసరాలు, విస్తరణ కోసం భూ సేకరణ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు జరగడం అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జనగామ పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుల మధ్య మాటల యుద్ధం జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సీతక్క, పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కాదని, ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాల్లో ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మరోవైపు, కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించగా, ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేయగా, బీఆర్ఎస్ శ్రేణులు 'జై పల్లా' అంటూ ప్రతి నినాదాలు చేశారు.

## మేడారం జాతరకు దక్షిణ
## మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లు

ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఏకంగా 28 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. మేడారానికి నేరుగా రైలు మార్గం లేనందున, సమీపంలోని ప్రధాన రైల్వే స్టేషన్లయిన వరంగల్, కాజీపేటలకు ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఈ నెల 28, 29 తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. సికింద్రాబాద్ నుంచి మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్‌తో పాటు నిజామాబాద్ నుంచి వరంగల్‌కు, కాజీపేట నుంచి ఖమ్మం, ఆదిలాబాద్ ప్రాంతాలకు ఈ రైళ్లను నడుపుతున్నారు. దీనివల్ల హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం సులభతరం కానుంది. రైళ్ల ద్వారా వరంగల్, కాజీపేట స్టేషన్లకు చేరుకున్న భక్తులు, అక్కడి నుంచి నేరుగా మేడారం గద్దెల వద్దకు వెళ్లేందుకు టీజీఎస్ఆర్టీసీ భారీ స్థాయిలో బస్సులను సిద్ధం చేసింది. రైల్వే స్టేషన్ల ప్రాంగణంలోనే ప్రత్యేక బస్ పాయింట్లను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి నిరంతరాయంగా బస్సులను నడుపుతారు. రైలు దిగిన వెంటనే బస్సు అందుబాటులో ఉండేలా రైల్వే, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. జాతర ముగిసే జనవరి 31 వరకు ఈ రవాణా సౌకర్యాలు కొనసాగుతాయి.

### ఈసారి భక్తులకు అందుబాటులోకి హెలికాప్టర్ సేవలు

ఈసారి ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి. హనుమకొండ నుంచి మేడారానికి ఈ సేవలను వినియోగించుకోవచ్చు. అయితే, ఇందులో రానుపోను ప్రయాణానికి రూ. 35,999 వరకు ఖర్చవుతుందని నిర్వాహకులు తెలిపారు. సొంత వాహనాలు లేనివారికి, ప్రైవేట్ వాహనాల అధిక ఛార్జీల నుంచి తప్పించుకోవాలనుకునే వారికి రైలు, బస్సుల అనుసంధానం ఒక గొప్ప అవకాశంగా నిలుస్తోంది. ఈ ఏర్పాట్ల వల్ల భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా వనదేవతలను దర్శించుకోవచ్చని అధికారులు ఆశిస్తున్నారు.

## సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా
## ఫోన్లు ట్యాపింగ్ చేయించారు

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవని అన్నారు. అవినీతి, అక్రమ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. దేశ భద్రత కోసం కూడా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంటుందని, దానికి తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేదని అన్నారు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జిల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో మంచి అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా విచారణ జరిపే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకునే వాళ్లమని అన్నారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. "బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు



కలిగిందన్నారు. "క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

### రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్ఆర్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డీఎంకేకు కౌంట్ డౌన్ ప్రారంభం- తమిళనాడులో ఎన్ డీఏ ప్రభుత్వ ఏర్పాటు పక్కా

మొదటి పేజి తరువాయి

ప్రోత్సహించే ప్రభుత్వం). దానికి ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంతో పనిలేదు. అది కేవలం ఒక కుటుంబం కోసం పనిచేస్తోంది. డీఎంకేలో ఎదగాలంటే వారసత్వం, అవినీతి, మహిళలను దూషించడం, మన సంస్కృతిని అవమానించడం వంటివే అర్హతలు. ఈ ప్రభుత్వ హయాంలో ఎంత అవినీతి జరుగుతుందో, అది ఎవరి జేబుల్లోకి చేరుతోందో, చిన్న పిల్లాడికి కూడా తెలుసు. డీఎంకే బారి నుంచి తమిళనాడును విడిపించాలి. అందుకే తమిళ ప్రజలు డీఎంకే ప్రభుత్వాన్ని కూల్చివేయాలని నిర్ణయించుకున్నారు. ఇక్కడ బీజేపీ-ఎన్ డీఏల డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం."

– ప్రధాని మోదీ

డబుల్ ఇంజన్ సర్కార్ అవసరం!

'గత 11 ఏళ్లలో ఎన్ డీఏ ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గొప్ప కృషి చేసింది. తమిళనాడు అభివృద్ధి కోసం కేంద్రంతో భుజం భుజం కలిపి నడిచే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని' ప్రధాని అన్నారు. తమిళనాడు అభివృద్ధిలో యువశక్తి, మహిళా శక్తి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కానీ ఇక్కడి డీఎంకే ప్రభుత్వం మన యువతను మాదకద్రవ్యాలకు, డ్రగ్ మాఫియాకు అప్పగించింది. ఇక్కడ తల్లులు తమ పిల్లల గురించి ఆందోళన చెందుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తమ కళ్ల ముందే నాశనం కావడాన్ని చూస్తున్నారు. డ్రగ్ మాఫియాలు పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. వాస్తవానికి మాజీ ముఖ్యమంత్రి 'సెల్వి' జయలలిత తమిళనాడులో నేరాలను నియంత్రించడానికి చాలా కృషి చేశారు. కానీ నేడు మహిళలు చాలా బాధలు పడుతున్నారు. తిరుప్పరంకుండ్రం కొండపై కార్తిక దీపం పెట్టే విషయంలో భక్తుల హక్కులకు అండగా మా నేతలు నిలిచారు. కానీ డీఎంకే ప్రభుత్వం మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోంది. హిందూ సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు, భక్తుల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది. చివరకు న్యాయస్థానాలను కూడా వదలడం లేదు' అని మోదీ విమర్శించారు. రైతులు, మత్స్యకారుల కోసం! "ఎన్ డీఏ సర్కార్ 'మత్స్య సంపద యోజన'ను నిర్వహిస్తోంది. ఈ పథకం కింద మత్స్యకారులకు డీప్ సీ ఫిషింగ్ బోట్లను అందిస్తున్నారు. అంతేకాదు వారికి 50వేల కిసాన్ క్రెడిట్ కార్డులను కూడా ఇచ్చారు. ఎన్ డీఏ ప్రభుత్వం చిన్న రైతులు, మత్స్యకారులను సహకార సంఘాలతో అనుసంధానిస్తోంది. అంతేకాదు కర్షకుల కోసం రైతు ఉత్పత్తిదారు సంస్థల (ఎఫ్ పీఓ)కు గొప్ప ప్రాధాన్యత ఇస్తోంది. తమిళనాడుకు ఆహార ప్రాసెసింగ్ కు సంబంధించిన అపారమైన సామర్థ్యం ఉంది. అందుకే తమిళ రైతులు,



మత్స్యకారుల ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరేలా ఎన్ డీఏ సర్కార్ కృషి చేస్తోంది" అని మోదీ అన్నారు.

కూటమి బలప్రదర్శన

ఎన్నికల సంవత్సరంలో ప్రధాని మోదీ తొలిసారి తమిళనాడులో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి, ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ , పీఎంకే నేత డాక్టర్ అన్బుమణి రామదాస్ , టీఎంసీ-ఎం నేత జీకే వాసన్ తదితర అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ విధంగా ఈ ర్యాలీ ఎన్ డీఏ కూటమి బలప్రదర్శనగా నిలిచింది.

# గణతంత్ర వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' శకటం కళ్లజోళ్లతో సెక్యూరిటీ

మొదటి పేజి తరువాయి



సైనికదళాలు ఆపరేషన్ సిందూర్ శకటాన్ని ప్రదర్శించనున్నాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. భీకర వైమానికదాడులతో బెంబేలెత్తిపోయిన దాయాది దేశం కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. ఆపరేషన్ సిందూర్ భారత ఆయుధ సంపత్తితోపాటు త్రివిధ దళాల పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో గణతంత్ర వేడుకల పరేడ్‌లో ఆపరేషన్ సిందూర్ శకటాన్ని సైనిక బలగాలు ప్రదర్శించనున్నాయి. "ఆపరేషన్ సిందూర్‌ను ఈ శకటం ద్వారా ప్రదర్శించబోతున్నాం. కేవలం 88 గంటల్లో పాకిస్థాన్‌పై ఎలా విజయం సాధించామో చెప్పబోతున్నాం. ప్రధాన టార్గెట్లను ధ్వంసం చేశాం. మొదటిరోజు రాత్రి 9 ఉగ్రస్థావరాలపై దాడులు చేసిన విషయాన్ని చూపబోతున్నాం. గగనతల రక్షణకు ఉద్దేశించిన ఎల్-70 గన్స్, ఆకాశ్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టిలరీ ఆయుధాలు, మొదటిరోజే ఉపయోగించిన రఫేల్ ఫైటర్లను శకటంలో ఏర్పాటు చేశాం. బ్రహ్మోస్ క్షిపణుల ద్వారా పాక్ వైమానిక స్థావరాలు, హ్యాంగర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, రన్‌వేలను ధ్వంసం చేశాం. ఎస్-400 క్షిపణి అత్యంత దూరంలో ఉన్న పాకిస్థాన్‌కు చెందిన ఏడబ్ల్యూసీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ధ్వంసం చేసింది. 300కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించింది." అని సైనిక కమాండర్ మనీశ్ పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది జరగబోయే గణతంత్ర వేడుకల కోసం పోలీసులు ఈసారి అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. దేశంలో ఉగ్ర దాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రణాళిక రచిస్తున్నట్లు నిఘా సంస్థలు హెచ్చరించిన వేళ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అందులో భాగంగా అత్యంత ఆధునాతన ఏఐ ఆధారిత కళ్లజోళ్లను దిల్లీ పోలీసులు తొలిసారిగా గణతంత్ర దినోత్సవాల్లో ఉపయోగించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫేషియల్ రికగ్నిషన్, థర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధునిక టెక్నాలజీలు కలిగి ఉన్న ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా అనుమానితుల కదలికలపై పోలీసులు నిరంతర నిఘా పెట్టనున్నారు. ఈ కళ్లజోళ్ల ద్వారా పోలీసుల మొబైల్ ఫోన్లకు నేరగాళ్ల డేటాబేస్ అనుసంధానమై ఉంటుంది. రద్దీ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే, వారి ముఖాలను స్కాన్ చేసి క్షణాల్లో వారి వివరాలను అందిస్తాయి. కళ్లజోడు ధరించిన పోలీసు అధికారికి నేర చరిత్ర లేని వ్యక్తి కనిపిస్తే మొబైల్‌లో 'గ్రీన్ బాక్స్' కనిపిస్తుంది. ఒకవేళ పోలీసు రికార్డుల్లో ఉన్న నేరగాడు అయితే వెంటనే 'రెడ్ బాక్స్' కనిపిస్తూ హెచ్చరిస్తుంది. దీనివల్ల భౌతిక తనిఖీలు లేకుండానే, క్షణాల్లో నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. ఒక నేరగాడు 20 ఏళ్ల క్రితం ఫోటో పోలీసు రికార్డుల్లో ఉండి ఇప్పుడు తన రూపాన్ని మార్చుకున్నా ఈ కళ్లజోడు నేరస్థులను గుర్తుపడుతుందని అడిషనల్ పోలీస్ కమీషనర్ దేవేష్ కుమార్ తెలిపారు. ముఖాలను గుర్తించడమే కాకుండా ఈ కళ్లజోడుకు ఉన్న 'థర్మల్ ఇమేజింగ్' టెక్నాలజీ ద్వారా దుస్తుల లోపల దాచుకున్న ఇనుప వస్తువులు, మారణాయుధాలను కూడా ఇవి పసిగట్టగలవని చెప్పారు. కానిస్టేబుల్ స్థాయి అధికారి నుంచి ఈ కళ్లద్దాలను వాడుతారని తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాల్లో కూడా ~x ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను అమరుస్తామని వెల్లడించారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంటికి కనిపించని ముప్పును గుర్తించడానికి ఈ కళ్లజోళ్లు బాగా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

### వర్షాన్ని లెక్కచేయకుండా కవాతు కొనసాగిస్తోన్న సైన్యం

మరోవైపు, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దిల్లీలో పరేడ్ కోసం భారత త్రివిధ దళాలు సిద్ధమౌతున్నాయి. ఈ సందర్భంగా కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహాలు జరుగుతున్నాయి. ఓ వైపు వర్షం కురుసి నేల జారుడుగా మారినప్పటికీ, సైనిక దళాలు మాత్రం కవాతును ఆపలేదు. వర్షంలో తడిసిన యూనిఫాం, బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేశాయి. గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగడం, వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేయడంతో ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మార్మోగింది.

# అందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు.. సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజి తరువాయి

ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారు.. అని ప్రశ్నించారు. రెండేళ్లు దాటినా లీకు రాజకీయాలే నడుపుతారా.. అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు.

### వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు..

సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల



మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు.

### తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

### సమావేశానికి శశి థరూర్ డుమ్మా- రాహుల్ గాంధీపై తీవ్ర అసంతృప్తే కారణమా?

అయితే కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో పాల్గొనాల్సి ఉన్నందున, పార్టీ సమావేశానికి హాజరవ్వడం కుదరదని శశి థరూర్ సమాచారం అందించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ శశిథరూర్ చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఆగ్రహం తెప్పించాయి. ఈ క్రమంలోనే శశి థరూర్‌ను పార్టీ నుంచి దూరం పెడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

# రాజధానులకూ చట్టబద్ధత అవసరమా?

దేశంలో మరే రాష్ట్రంలో లేని విచిత్ర పరిస్థితి ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటుంది. దేశంలో ఏ రాష్ట్రం తన రాజధానిని రక్షించుకోవాల్సిన అగత్యం ఏర్పడలేదు.. ఏ రాష్ట్రం ఈ స్థాయిలో రాజకీయ వ్యంగ్యాన్ని ఎదుర్కోలేదు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఒక్క రాష్ట్రానికి కూడా రాజధాని చట్టబద్ధత కోసం ప్రత్యేక చట్టం చేయాలన్న డిమాండ్ రాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రాజధానిని రక్షించుకోవడానికి చట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది .. దేశంలో ఎక్కడా ప్రభుత్వం మారితే రాజధాని మార్చాలి అనే చర్చ జరగలేదు. దేశంలో ఏ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం రాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాజధాని అంశం ప్రాంతీయ విద్వేషాలకు ఇంధనంగా మారి చట్టబద్ధత కల్పించాల్సిన స్థాయికి దిగజారి రాజధానిని చట్టంలో బంధించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాజ్యాంగానికి చట్టబద్ధత అసాధారణం!

భారత రాజ్యాంగంలో కూడా ఎక్కడా రాజధానికి చట్ట బద్ధత కల్పించాలనే నిబంధన లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనా నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారం ఉంది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల రాజధానులు ఎగ్జిక్యూటివ్ నిర్ణయాల ద్వారానే ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు చట్టం అవసరమైంది? ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజధాని మార్చే చర్చ పెట్టే రాజకీయాలు ఉన్నంత కాలం రాష్ట్రం ముందుకు వెళ్లదు. ప్రజలు అభివృద్ధి ఎరుగరు. రాజధానికి చట్టబద్ధం చేయడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రక్షణ.

ఏ కోడ్ లేని రాజధాని..

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో విశాఖ పట్నంను పరిపాలనా రాజధానిగా ప్రకటించడంతో ప్రధానంగా రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భవిష్యత్ అంధకారంలో చిక్కుకుంది. మూడు రాజధానులే తమ రాజకీయ అజెండా అని ప్రకటించి, ఎన్నికల్లో పోటీ చేసిన వైసీపీ పరాజయం పాలైంది. రాజధాని అమరావతికి ఇంత వరకు ప్రత్యేకంగా పోస్టల్ శాఖలో పిన్ కోడ్ లేదు. టెలికం శాఖకు సంబంధించి ఎస్టీడీ, ఐఎస్ఓ కోడ్ లేదు. వెలగపూడిలోని సచివాలయం, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రులు కార్యాలయాల్లో ఈ రెండు కోడ్లతోనే ల్యాండ్ ఫోన్లు కొనసాగుతున్నాయి. ప్రత్యేక పిన్ కోడ్ కేటాయింపు లేదు. ఏపీలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా? అనే సందేహం

# సంపాదకీయం

## పోరు వీరుల సమైక్య గానం

ఫైజ్ అహ్మద్ ఫైజ్ అంటే మెదిలే మొట్టమొదటి క్వాలిటీ -- ప్రేమ, విప్లవం. ప్రేమ అన్నది జీవితంలో అంతకంటే పెద్ద బాదరబందీ లేని వాడికి జీవితాన్ని రొమాంటిసైజ్ చేసుకోడానికి మాత్రం... ఫైజ్ అహ్మద్ ఫైజ్ అంటే మెదిలే మొట్టమొదటి క్వాలిటీ -- ప్రేమ, విప్లవం. ప్రేమ అన్నది జీవితంలో అంతకంటే పెద్ద బాదరబందీ లేని వాడికి జీవితాన్ని రొమాంటిసైజ్ చేసుకోడానికి మాత్రం పనికి వచ్చే విషయం (మగ ఆడ మధ్య ఉండే ఎమోషన్ గురించి మాత్రమే ఇక్కడ మాట్లాడుతుంది). లేదా ఇంకొంత ఉపయోగకరంగా జీవితంలో ఒక తోడు వెతుక్కోడానికి అడుగులు వేసేవాళ్ళకు అవసరమైన ఎమోషన్. కాని ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఈ ప్రైవేట్ ఎమోషన్‌పై పుట్టినంత కవిత్వం, సినిమాలు, కథలు మరే ఇతర ఎమోషన్ మీదా పుట్టలేదు. అయితే ఫైజ్ గొప్పతనం ఏంటంటే -- ఒక నిర్బంధ రాజ్యంలో ఉన్నప్పుడూ, ఒక తిరుగుబాటు ప్రేరేపించే అవసరమున్న సందర్భంలో ఉన్నప్పుడూ ఈ ప్రేమ ఎలా వ్యక్తీకరించబడుతుంది అన్నది ఆయన ఇతివృత్తం. 'ఇష్క్, 'ఇంక్విలాబ్ణ కలగలిపి కొత్త ఎమోషన్‌ను కనుగొన్న కవి ఫైజ్ అహ్మద్. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో జన్మించిన ఫైజ్ అహ్మద్ పాకిస్థాన్ కమ్యూనిస్ట్ పార్టీకి దగ్గరగా పని చేసే 'ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్ణలో నాయకత్వ స్థానంలో పని చేసాడు. అందుకు బహుమానంగా పాకిస్థాన్ ప్రభుత్వం అతనిపై రావల్పిండి కుట్ర కేసు మోపి నాలుగేళ్ళపాటు అక్రమంగా జైలులో ఉంచింది. ఆ జైలు నుండి ఎన్నో అద్భుతమైన కవితలు వెలువడ్డాయి. వాటినే మన దేశ ఆదివాసీ బడుగు వర్గాల సంక్షేమకాంక్షి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా తాను జైలులో ఉన్నప్పుడు తెలుగు చేశాడు. అదే ఈ పుస్తకం. జీఎన్ సాయిబాబా స్వయానా కవి. ఈ అనువాదం అతనికీ, ఫైజ్‌కూ మధ్య ఒక మమేకం వల్ల పుట్టింది. "అర్ధరాత్రి, జాబిలి, అచేతన స్థితి---/ అస్తిత్వమంతా ఒంటరితనం సంతరించుకుంది/ దట్టమైన వృక్షాల తలల మీద/ అలసిన వెన్నెల స్వరం నిద్రపోతోంది..." ఇలా అచేతన స్థితిలో, "సమ్మో హన రాగాలలో మత్తుగొలిపించే స్వరాలు పలుకుతున్నాయి --- ఆశ, స్వప్నం, నీ సుందర వదనం" అంటూ నిస్సహాయంగా ప్రేమను పలికిస్తాడు ఫైజ్. "ప్రేయసిని కలిసే ఆనందమే కాకుండా/ ప్రపంచంలో ఇంకా ఎన్నో విషాదాలూ సౌఖ్యాలూ ఉన్నాయి/ మునపటిలానే నిన్ను ప్రేమించమని నన్ను అడగకు ప్రియా" అని వ్యక్తుల మధ్య ప్రేమను ఒక విశాలమైన విజన్ ముందు సరండర్ చేస్తాడు. హృదయానికి "మళ్లీ ఒకసారి సంభాళించుకునే సిద్ధాంతాన్ని ప్రభోధించు/ మరోసారి సగాన్నీ పరిచయానికి పెట్టే నిర్దయాన్నీ వదిలిపెట్టు/ రండి, ఎందుకంటే ఈ రోజూ ప్రేమ కథ మొదలైంది/ ప్రేమ కథల అంతం మీద ఇప్పుడు కథనాలు వినిపిద్దాం రండి". -- ప్రేమ మీద కాదు, ప్రేమ కథల అంతం గురించి కథనాలు వినిపించడం అంటే -- ప్రేమ కోసం అర్రులు జాచే మనస్సులు నిర్బంధంలో ఎలా మూగవోతాయో హృదయాన్ని తాకే ఒక హింసను వ్యక్తీకరిస్తాడు. ఈ కవిత్వ పుస్తకంలో ఎంతో విషాదం ఉంది, ఎంతో విరహం ఉంది, ఎంతో నిరసన ఉంది, ఎంతో తిరుగుబాటు ఉంది. ఫైజ్ అహ్మద్ ఫైజ్ కవిత్వంలో ఉన్న ఎమ్ముజాష్ట్రశీతీఅఝుశ్రీ తీవంఅర్ఘుఅషెవ ను పట్టడంలో అనువాదకర్త చాలా వరకు సక్సెస్ అయ్యాడనే చెప్పవచ్చు. సాధారణంగా అనువాదాల్లో కవిత్వం గాఢతను కోల్పోతుంది. అది తప్పనిసరి. ఇక్కడ అనువాదకర్త ఆ సారం పోకుండా తెలుగులో ప్రతిబింబించేందుకు ప్రయత్నించాడు. ఇందులో "కొట్టు" "చంపు" "తుపాకీ పేల్చు" "గునపం దింపు" లాంటి అట్టహాస ప్రతిఘటన భాష ఉండదు. స్మూత్‌గా రోల్ అవుతున్న భాషతో ఈ స్థితిగతులను వదిలించుకోవాలి అనే ఒక తృష్ణను ప్రేరేపించే విధానం మనసుకు తెలిసిపోతుంది. సాయిబాబాకు లేని అనారోగ్యం లేదు. లివర్, పేంక్రియాస్, గుండె, ఊపిరితిత్తులు -- ప్రతి అవయవం కూడా జైలు పరిస్థితులకు తల ఒగ్గి అనారోగ్యం పాలయ్యాయి. కాని మనస్సు మాత్రం పటిష్టమైన ఆరోగ్యం తోనే ఉండింది. జైలు జీవితంలో సరైన బాత్‌రూమ్ కూడా లేని పరిస్థితుల్లో, తొమ్మిదేళ్ళు ప్రతిక్షణం తాను ప్రేమించి పెళ్ళి చేసుకున్న వసంత గారిని, తనఒకే పాప మంజీరాను మిస్ అవుతూనే ఉన్నారు సాయిబాబా. అనుక్షణం ఆ కఠిన పరిస్థితుల మధ్య-- జైలు గోడల మధ్య -- ఈ సమాజం కోసం తన మెదడుకు పని పెడుతూనే ఉన్నారు. జైల్లో ఉన్నప్పుడు ఎంగుగీ కవిత్వాన్ని కూడా అనువాదం చేసాడు. అలాగే "నేను చావును నిరాకరిస్తున్నా" అని తన స్వంత కవితా సంకలనం కూడా రాసాడు. ఈ పుస్తకానికి సాయిబాబా కూతురు మంజీర ముందుమాట రాసింది. ఈ కవిత్వం అంతా ఒక అనుభవం అయితే ఈ ముందుమాటలో గుండెకోత ఒక ఎత్తు. ఈ ఎమోషన్ గురించి ఇక్కడ విడదీసి రాసి దానిని పల్చబరచకూడదు. అది పుస్తకం కొని, నిశ్శబ్దమైన గదిలో ఒంటరిగా కూర్చుని -- చదివి అనుభూతి పొందాల్సిందే! ఈ పుస్తకం ఒక నిరసన, ఒక ప్రేమ కావ్యం, ఒక ప్రతిఘటన సమాహారం ఒకటే కాదు రెండు సంస్కృతుల, రెండు విభిన్న కాల సమయాల, ఇద్దరి పోరు వీరుల సమైక్యగానం!

# ప్రగతి విస్తరణకు జల మార్గాలు



జలమార్గాలు అతి ప్రాచీనమైన రవాణా సాధనాలు. రోడ్లు, రైళ్లు, విమానాలు లేని రోజుల్లో మన పూర్వీకుల ప్రయాణాలు, సరకుల రవాణా నదీనదాలు, వాగులు, వంకలు, ఏర్లు, కాలువలు తదితరాల ద్వారా సముద్రానికి అనుసంధానమై సాగేవి. ఆ జల మార్గాలు మన ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా ఉండేవి. కాలక్రమంలో కనుమరుగైన ఆ వనరులను పునరుద్ధరించుకుంటే సంపద సృష్టికి అవి ఎంతో అక్కరకొస్తాయి. వివిధ ప్రాంతాల ప్రజల్ని, భిన్న సంస్కృతుల్ని మమేకం చేసి వర్తక, వాణిజ్య, కళాత్మక సంబంధాల్ని విస్తరించుకుంటూ సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని మన పూర్వీకులు సాకారం చేశారు. జల మార్గాల ద్వారా ద్వీపాంతర, ఖండాంతర వలసల్ని ప్రోత్సహించి ఆయా ప్రాంతాల ఆర్థిక పరిపుష్టికి పునాదులు వేశారు. ప్రాచీన రేవుల ప్రస్తావన పరంగా రాష్ట్ర రాజధాని అమరావతికి సమీపంలో 'ధరణికోట' చారిత్రక ప్రసిద్ధి పొందింది. శాతవాహనుల రాజధానిగా విలసిల్లిన పట్టణమది. దీన్ని ధాన్యకటకం అనీ పిలిచేవారు. ధరణికోట ప్రపంచ ప్రముఖ వాణిజ్య, వ్యాపార కేంద్రంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రెండువేల సంవత్సరాల క్రితమే ఇక్కడ ఒక ఇన్‌ల్యాండ్ పోర్టు (భూతల రేవు) ఉన్నట్లుగా పురావస్తు సర్వేల్లో బయటపడింది. పెద్ద బండరాయిని తొలచి నిర్మించిన సొరంగం ద్వారా కృష్ణా నదిని కలుపుతూ రవాణా మార్గం ఏర్పాటు చేశారు. నదీ ముఖద్వారం దగ్గర ఈ కాలువకు ఇరువైపులా సరకుల్ని ఎత్తడానికి, దించడానికి అనువుగా కర్రలతో కట్టిన ప్లాట్‌ఫారాలు తవ్వకాల్లో వెలుగుచూశాయి. ఇప్పుడు మనం నదుల్ని అనుసంధానం చేస్తున్నట్లు, ఆ రోజుల్లో కాలువలు, నదులను సముద్రయానానికి అనువుగా ఏకీకృతం చేసినట్లు అవగతమవుతుంది. ఆగ్నేయాసియా, పశ్చిమాసియా దేశాలతో ధరణికోటకు వాణిజ్య సంబంధాలు ఉన్నట్లు రుజువయ్యింది.

సుదూర తీరాల నుంచి...

నేటి మచిలీపట్నం (నాటి మసులా) ముఖద్వారానికి ఆనుకుని ఉన్న 'ఘంటసాల' దగ్గర ప్రవహించే ఉప్పుటేరు ప్రవాహం ఆ గ్రామాన్ని సముద్రానికి కలుపుతూ ఉండేది. అప్పట్లో ఈ ప్రాంతం వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి. కృష్ణా-గోదావరి మైదాన ప్రాంతాల్లో ధాన్యం విస్తారంగా పండేది. ఘంటసాల ఓడరేవు నుంచి ధాన్యం, వస్త్రాలు ఎగుమతి అయ్యేవి. నౌకా చిత్రాలున్న శాతవాహన నాణేలు, రోమన్ల బంగారు నాణేలు పురాతత్వ తవ్వకాల్లో విరివిగా దొరికాయి. దీన్ని బట్టి ఈ ప్రాంతం ఆ రోజుల్లోనే రోమ్ సామ్రాజ్యంతో వర్తక, వాణిజ్యం జరిపినట్లు రుజువవుతోంది. కాలక్రమేణా సముద్ర మట్టం కుంచించుకుపోవటంతో ఈ ఓడరేవు కనుమరుగైంది. కాకినాడకు సమీపంలోని పిఠాపురంలో జరిపిన తవ్వకాల్లో 'పితుండా' అనే పాత రేవు బయటపడింది. దీన్నుంచి 'చంపా' (నేటి కంపూచియా) దేశంతో వర్తక సంబంధాలు నెరిపినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. వస్త్ర పరిశ్రమకు పితుండా ప్రసిద్ధి. కాకతీయ రాజైన గణపతి దేవుడు బాపట్ల సమీపంలోని మోటుపల్లి రేవు ద్వారా సముద్రయానాన్ని బాగా ప్రోత్సహించినట్లు అక్కడి శిలాశాసనమే చెబుతోంది. సరకుల రవాణాతో పాటు సముద్ర ప్రయాణికుల కోసం నౌకలు చైనా నుంచి ఇక్కడికి వచ్చేవని తెలుస్తోంది. ఒంగోలు సమీపాన ఉన్న 'కొత్తపట్నం' క్రీకు(కయ్య)లో కృత్రిమ రవాణా కాలువ తీర ప్రాంతాన్ని సముద్రంతో కలిపేదని చరిత్ర చెబుతోంది. పెద్ద ఓడలు ఇక్కడికి వచ్చేవట. ఇక 'కోరింగ, తాళ్లరేవు'లు ప్రత్యేకతను సంతరించుకున్న పోర్టు సిటీలు. కాకినాడ రేవు కంటే ముందే ఇక్కడ వాణిజ్యం వెల్లివిరిసినట్లు తెలుస్తోంది. నౌకా నిర్మాణం, మరమ్మతుల సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ వాణిజ్య కేంద్రాలు ఇంగ్లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో సంబంధాలు నెరిపాయి. సముద్రయానానికి పనికొచ్చే భారీ తాళ్ల తయారీ కేంద్రంగా 'తాళ్లరేవు' ప్రసిద్ధి చెందింది. కోరింగతో అనుసంధానమై మయన్మార్, కలకత్తా ఓడరేవులతో పోటీపడి వర్తక వాణిజ్యాలు ఇక్కడ సాగేవని సమాచారం. 1839లో వచ్చిన పెను తుపాను ధాటికి ఈ జంట పోర్టులు కొట్టుకుని పోయాయి. 1805లో కోరింగలో ఏర్పాటు చేసిన లైట్‌హౌస్ నేడు శిథిలావస్థలో ఉంది. ఇక ఉత్తరాంధ్ర తీరంలో వంశధార నదీ ముఖద్వారాన ఉన్న 'కాళింగపట్నం' ఓడరేవు చెప్పుకోదగ్గ ప్రాచీన వాణిజ్య కేంద్రం. తూర్పు గంగై రాజుల రాజధానిగా, కాళింగుల పట్టణంగా అది వినుతికెక్కింది. నాగర్లపేట తవ్వకాల్లో బయటపడ్డ ఆధారాల ప్రకారం 'దంతపుర' అనే మరో పురాతన రేవు ఇప్పటి శ్రీకాకుళం రైల్వేస్టేషన్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. తామ్రలిప్తి (పశ్చిమ్ బెంగాల్), మయన్మార్, శ్రీలంక, మలేసియా దేశాలతో అక్కడి నుంచి వర్తక, వ్యాపారాలు సాగిన దాఖలాలు ఉన్నాయి. ఇసుక భారీగా మేట వేయడం, నిర్వహణ లోపాలతో కాలక్రమేణా ఈ రేవులు వాడుకలో లేకుండా పోయాయి.

### ఎంతో అనుకూలం

భౌగోళికంగా చూస్తే దేశం మూడు వైపులా బంగాళాఖాతం, అరేబియా సముద్రం, ఈ రెండింటిని కలుపుతూ హిందూ మహాసముద్రం వ్యాపించి ఉన్నాయి. 11,098.81 కిలోమీటర్లు పొడవైన సముద్ర తీర ప్రాంతం మనకు ప్రకృతి ప్రసాదించిన వరం. నదులన్నీ తీర మైదాన ప్రాంతాల్లో ప్రవహించి సముద్రాల్లో కలిసిపోతున్నాయి. ఈ తీరం వెంబడి 165కు పైగా చిన్న, మధ్య తరహా ఓడరేవులు ఉన్నాయి. ఏపీకి దాదాపు 1,053.07 కిలోమీటర్లు పొడవైన తీర ప్రాంతం ఉంది. మైదాన ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, వంశధార నదులు జాతీయ, అంతర్జాతీయ జల రవాణాకు, నౌకాయాన పరిశ్రమలకు, ఓడరేవుల నిర్మాణానికి, అంతర్గత జల, తీర ప్రాంత రవాణాకు ఎంతో అనుకూలం. గొలుసుకట్టుగా ఈ జలరవాణా వ్యవస్థను కలుపుతూ పోవాలి. నదుల అనుసంధానానికి అనుబంధంగా కాలువలూ నదుల్ని సముద్రంతో కలుపుతూ నౌకాయానానికీ పెద్దపీట వేయాలి. ఇది రాష్ట్ర, దేశ సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా దోహదపడుతుంది. ఈ దిశలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికే వేస్తున్న అడుగులు మరింత వేగవంతం కావాలి.

# పాలమూరు డీపీఆర్ వాపస్ పాపం కేంద్రానిదే!

### దక్షిణ కాశీ కాళేశ్వరాన్ని ముంచే ప్రతిపాదన-3



కాళేశ్వరాన్ని కేసీఆర్ పూర్తి చేసి పాలమూరును నిర్లక్ష్యం చేసినారని, 27 వేల కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వకుండా వదిలిపెట్టేశారని, ఒక్క ఎకరానికి నీరివ్వలేదని, కేసీఆర్ హయాంలోనే పాలమూరు డీపీఆర్ వాపస్ వచ్చిందని, ఒక్క అనుమతి కూడా రాలేదని ప్రభుత్వ పెద్దలు జనవరి 2న అసెంబ్లీలో అన్నమాటలు కదా! మక్కీకి మక్కీ ఇవే మాటలు జనవరి 6న బీజేపీ మేధావి వెదిరె శ్రీరాం కూడా అన్నారు. వ్యవహారం చూస్తే.. అందరూ కూడబలుక్కొని ఒకే మాట మాట్లాడుదాం అనుకున్నట్టుగా ఉన్నది. ఈ మాటలతో పాటూ పాలమూరు ప్రాజెక్టుకు హైడ్రాలజీ, పర్యావరణ అనుమతులు రాలేదని కూడా అన్నారు. హైడ్రాలజీ అనుమతి రాని మాట నిజమే. అయితే కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల సలహా కమిటీ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి ఇవ్వవచ్చునని సిఫారసు చేసిన సంగతిని మాత్రం మరుగున పెట్టారు ఈ అపర మేధావి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కథ ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే మొదలయ్యింది. తెలంగాణా విశ్రాంత ఇంజినీర్ల సంఘం తయారుచేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను శాసనసభ ఎన్నికలకు రెండు నెలల ముందు ఆనాటి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు విఠల్‌రావు గారి సారథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు 4.2.2009న అందజేయడం జరిగింది. ఆ నివేదికపై 'జూశ్రీ.×అజవర్‌అస్త్రుఘ్వ' అని వైఎస్సార్ స్వయంగా రాసి సంతకం చేసినారు. ఆ లేఖను సీఎం కార్యాలయం అదేరోజు సాగునీటి శాఖ కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్‌కి పంపించింది. ఎన్నికల్లో గెలిచి వైఎస్సార్ రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కాని పాలమూరు దస్త్రం గతి ఏమయ్యిందో పట్టించుకున్నవారు లేరు. ఐదేండ్ల తర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం 2014 ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రాజెక్టు సర్వే కోసం జీవో నెంబరు 72ను 8.8.2013న జారీ చేసింది. జీవో అయితే జారీ అయ్యింది కానీ పని మాత్రం మొదలు కాలేదు. దస్త్రం మళ్ళీ అటకెక్కింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వం చేసిన మొదటి పనొ ఉమ్మడి రాష్ట్రంలో శాంక్షన్ అయి అటకమీద దుమ్ము పేరుకుపోయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు దస్త్రాన్ని కిందకు దించి, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ వారి అధీనంలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (జుూజ×- ఎస్కీ) వారిచే సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారు చేయించడానికి రూ.5.71 కోట్లను మంజూరు చేస్తూ జీవో నంబరు 69ని తేదీ 1.8.2014న జారీచేసింది. ఆనాటికి కాళేశ్వరం ఇంకా రంగంలోకి రానేలేదు. అంటే కాళేశ్వరం కంటే ముందే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. మూడునెలల తర్వాత అక్టోబర్ 2014లో ఎస్కీ వారు తయారుచేసిన ముసాయిదా నివేదికలోని ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో ప్రభుత్వ సలహాదారు దివంగత ఆర్ విద్యాసాగర్ రావు, సాగునీటి శాఖ సీనియర్ ఇంజనీర్లు, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు, ఎస్కీ ఇంజనీర్లతో, సాగునీటి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఇరిగేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్కే జోషి గార్ల సమక్షంలో కూలంకషంగా సమీక్ష జరిగింది. ఇందులో జూరాల జలాశయం నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు సాగునీరు, దారిపొడుగునా గ్రామాలకు తాగునీరు అందించాలని ప్రతిపాదించారు. జూరాల నుంచి నీటిని ఎత్తిపోసి నిల్వ చేసేందుకు ప్రతిపాదించిన మూడు జలాశయాల్లో.. కోయిల్‌కొండ (76 టీఎంసీ), గండీడ్ (35 టీఎంసీ), లక్ష్మీదేవిపల్లి (10 టీఎంసీ) -- భారీ ముంపు ఉన్నట్టు గుర్తించారు. ఈ మూడు జలాశయాల్లో మొత్తం 47 గ్రామాలు,16,342 ఇండ్లు, 80 వేల ఎకరాల భూమి ముంపునకు గురవుతాయి. 84,444 జనాభా నిర్వాసితులు అవుతారు. కఠినమైన పర్యావరణ చట్టాలు, భూసేకరణ, పునరావాస చట్టాలు అమల్లో ఉన్నఈ కాలంలో ఇంత భారీ ముంపుతో ప్రాజెక్టు నిర్మించడం కష్టసాధ్యమని, ఈ భారీ ముంపును గణనీయంగా తగ్గించాలని సమీక్షలో ఏకాభిప్రాయం వ్యక్తం అయ్యింది. నీటిని ఎత్తిపోసే జూరాల సోర్సుపై కూడా సమావేశంలో విస్తృతమైన చర్చ జరిగింది. జూరాల అప్పటికే ఒక లక్ష ఎకరాల స్వంత ఆయకట్టుతో పాటు 2 లక్షల ఎకరాల నెట్టెంపాడు ఆయకట్టుకు, 2 లక్షల ఎకరాల భీమా ఆయకట్టుకు, 38 వేల ఎకరాల కోయిల్‌సాగర్ ఆయకట్టుకు, మహబూబ్‌నగర్ తదితర పట్టణాలకు, గ్రామాలకు, తాగునీరు అందించే భారాన్ని మోస్తున్నది. దీనిపై రోజుకు 2 టీఎంసీల నీటిని తోడే పాలమూరు-రంగారెడ్డి లాంటి భారీ ప్రాజెక్టు భారాన్ని మోపితే జూరాల మీద ఆధారపడిన ప్రాజెక్టులకే కాదు పాలమూరు ప్రాజెక్టు కూడా నీటి లభ్యత లేక చతికిల పడిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అక్కడ రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకోవడానికి వరద కూడా 23 రోజులకు మించి ఉండదని ఎస్కీ వారు అంచనా వేశారు. కేసీఆర్ హయాంలో డీపీఆర్ వాపస్ వస్తే ఈ అనుమతులన్నీఎట్లా వచ్చినాయో విమర్శకులు ప్రజలకు వివరణ ఇవ్వాలి. జూూజ సిఫారసు రాగానే ఇక పర్యావరణ అనుమతి రావడం ఖాయం అన్న భావనతో ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో కాలువల తవ్వకానికి టెండర్లు పిలిచింది. కేంద్ర సంస్థల నుండి అనుమతుల జారీ ప్రక్రియ కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 3 కింద అదనపు ఎశీ=ను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ 6.11. 2023న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ స్వల్ప కాలంలోనే 70 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి రోజుకు 2.3 టీఎంసీల నీటిని ఎత్తిపోసే భారీ ఎత్తిపోతల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. కృష్ణా జలాలకు అదనంగా తుంగభద్ర నుంచి 450-600 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతాయి. అవసరం ఉన్నప్పుడు వాడుకోవడానికి శ్రీశైలం జలాశయంలో 150 టీఎంసీల ఝుతీతీఎ-శీజవతీ ర్శీతీఖ్రువని బచావత్ ట్రిబ్యునల్ అనుమతించింది. ఈ అంశాలన్నిటి నేపథ్యంలో, వేల కోట్లు ఖర్చు పెట్టే ప్రాజెక్టు సాఫల్యతను పెంచడానికి సోర్సును 7 టీఎంసీల జూరాల నుంచి 215 టీఎంసీల శ్రీశైలం జలాశయానికి మార్చాలని కూడా నిర్ణయం జరిగినది. అన్ని అధ్యయనాల తర్వాత సాంకేతిక అవసరాలను, ముంపును దృష్టిలో పెట్టుకొని నీటి సోర్సును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడమే సరైందని అందరూ స్వాగతించారు. పైన పేర్కొన్న నిర్ణయాలను పరిగణనలోనికి తీసుకొని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైన్ చెయ్యాలని ప్రాజెక్టు డీపీఆర్ తయారుచేస్తున్న ఎస్కీవారిని ప్రభుత్వం ఆదేశించింది. రీ-డిజైన్ అనంతరం ప్రాజెక్టు ప్రతిపాదనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. 1) నీటి సోర్స్ జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి మార్చడం, 2) ఆరు కొత్త జలాశయాలను ప్రతిపాదించడం, 3) ఆయకట్టు 10 లక్షల ఎకరాల నుంచి 12.30 లక్షల ఎకరాలకు పెంచడం, 4) గతంలో కంటే ముంపు గణనీయంగా తగ్గించడం. 90 టీఎంసీల నీటిని శ్రీశైలం జలాశయం నుంచి ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 5 లక్షల ఎకరాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30 వేల ఎకరాలు.. మొత్తం 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, 70 మండలాల్లో 1,226 గ్రామాలకు తాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తుదిరూపం తీ సుకున్నాయి. రీ-డిజైన్ తర్వాత నీటి నిల్వ సా మర్థ్యం 121 టీఎంసీల నుంచి 68 టీఎంసీలకు తగ్గించడంతో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిపోయింది. ముంపు గ్రామాలు 47 నుంచి 3౦20 తండాలకు, ముంపు బారిన పడే భూ మి 80 వేల నుంచి 50 వేల ఎకరాలకు, జనా భా 84 వేల

# మలుపు తిరిగిన మహా రాజకీయం

ఆరు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాలలో చక్రం తిప్పిన శివసేనను చీల్చిన సంతోషం బీజేపీకి ఎంతోకాలం నిలువలేదు. 20 ఏండ్ల క్రితం విడిపోయిన థకరే సోదరులు తిరిగి ఏకమయ్యారు. మరాఠా అస్తిత్వ నినాదం మళ్లీ తెరపైకి వచ్చింది. బీజేపీ నేతృత్వంలోని అధికార మహాయుతి సంకీర్ణ భాగస్వామి ఎన్సీపీ (అజిత్ పవార్) వేరుకుంపటి పెట్టుకుంది. ఏడాది కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల్లో దూసుకుపోయిన బీజేపీ నాయకత్వంలోని మహాయుతి వర్తమాన పరిణామాలతో కలవరపడుతున్నది. ఈనెల 15న జరుగనున్న 29 కార్పొరేషన్ల ఎన్నికలపై కొత్త రాజకీయ సమీకరణల ప్రభావం ఉంటుందా? దశాబ్దాలుగా ఊరిస్తూ వస్తున్న బృహణ్ ముంబై నగరపాలక పీఠం బీజేపీ వశమవుతుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో మూడింట ఒక వంతు స్థానాలు ఈ 29 కార్పొరేషన్ల పరిధిలోనే ఉన్నాయి. ప్రత్యేకించి దేశ ఆర్థిక రాజధాని ముంబైని గెలుచుకోవాలన్నకృతనిశ్చయంతో రెండేండ్లుగా పావులు కదుపుతోంది బీజేపీ. అందులో భాగంగా దశాబ్దాలుగా ముంబైపై ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న శివసేనను రెండుగా చీల్చి అధికారం నుండి దించేసింది. చీలికవర్గం నాయకుడు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా మహాయుతి పేరుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పనిలో పనిగా శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీని చీల్చి చీలికవర్గం నేత అజిత్ పవార్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో బలమైన మరాఠా అస్తిత్వ శక్తులు రెండూ బలహీనమయ్యాయి. ఇదే అదనుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు, పైచేయి సాధించిన షిండే, అజిత్ పవార్‌లను



ఉపముఖ్యమంత్రులుగా చేసి పక్కన పెట్టేసింది. ఫడ్నవీస్‌కు పగ్గాలు అప్పగించింది. ఈ సంక్రాంతికి జరుగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రత్యేకించి ముంబైలో పాగా వేయడం ద్వారా మహారాష్ట్ర సర్వంసహాధికారాన్ని కైవ సం చేసుకోవచ్చని భావించిన బీజేపీ తాజా రాజకీయ పరిణామాలతో బిత్తరపోయింది. 1966లో పాత్రికేయుడు బాల్ థకరే మరాఠా అస్తిత్వ నినాదంతో శివసేన ప్రారంభించారు. ఐదేండ్లకే మహారాష్ట్ర రాజకీయాలు శాసించే స్థాయికి శివసేన చేరుకుంది. ప్రత్యేకించి రాజధాని ముంబై నగరంలో తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. హిందుత్వ భావసారూప్యతతో దగ్గరైనా ఏనాడూ శివసేనను దాటి వెళ్ళే సాహసం చేయలేక పోయింది బీజేపీ. బాల్ థకరే బతికున్నంత కాలం మహారాష్ట్రలో ప్రత్యేకించి ముంబైలో ఆయన చెప్పిందే వేదం. అయితే తమ్ముని కుమారుడు రాజ్ థక్రే 2006లో శివసేనను వీడి మహారాష్ట్ర నవనిర్మాణ సేన ఏర్పాటు చేశారు. దాంతో శివసేన ఒక కుదుపునకు గురయింది. 2012లో బాల్ థకరే మరణించాక ఆయన కుమారుడు ఉద్ధవ్ థకరే శివసేనకు నాయకత్వం వహించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్ధవ్ నేతృత్వంలో శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి సంకీర్ణం విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. శివసేన నుంచి బీజేపీ విడిపోయి బయటకు వచ్చిన ఏక్‌నాథ్ షిండే మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. అజిత్ పవార్ నాయకత్వంలో ఎన్సీపీ చీలిక వర్గం కూడా పంచన చేరింది. వడ్డించే వాళ్ళు తనవాళ్ళే కదా. ఇంకేముంది అసలైన శివసేన, ఎన్సీపీ అవేనంటూ ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. ఆ పార్టీలకు అసల్‌దార్ అధినేతలైన ఉద్ధవ్ థక్రే, శరద్ పవార్ తమ పార్టీ పేర్లు సహా ఎన్నికల గుర్తులను సైతం కోల్పోయారు. ఇంత జరిగినా గత లోక్‌సభ ఎన్నికల్లో వారిద్దరి నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 30 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంది. బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి కూటమి 18కే పరిమితమైంది. అయితే ఆరు నెలలకే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మహాయుతి ఘన విజ యం సాధించింది. అదే ఒరవడిలో గత డిసెంబర్‌లో జరిగిన మున్సిపల్, నగర పంచాయ తీ ఎన్నికల్లో జోరును కొనసాగించింది.

# డయాబెటిస్‌తో కిడ్నీలు దెబ్బతింటాయా?

- షుగర్ వ్యాధిగ్రస్తులు కిడ్నీల విషయంలో అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు - కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యానికి మంచిదని సూచన



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య cడయాబెటిస్c. ఈ వ్యాధి ఉన్నవారికి షుగర్ అదుపులోనే ఉన్నా కూడా, ఏళ్లు గడుస్తున్న కొద్దీ శరీరంలోని కీలకమైన అవయవాలను క్రమంగా దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. కళ్లు, గుండె, కిడ్నీలు.. ఇలా ప్రతి అవయవమూ కాలం గడుస్తున్న కొద్దీ షుగర్ ప్రభావానికి లోనవుతూ ఉంటుందని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా మూత్రపిండాలకు ఎక్కువ నష్టం కలుగుతుందని చెబుతున్నారు. ఈ పరిస్థితిని డాక్టర్లు ఃడయాబెటిక్ నెఫ్రోపతిః అని పిలుస్తారు. ఈ సమస్య బయటకు కనిపించకుండా లోలోపలే జరుగుతుంది కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు క్రమం తప్పకుండా కిడ్నీ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!

### డయాబెటిస్, కిడ్నీ వ్యాధికి కారణమా? :

డయాబెటిస్‌ను సరిగ్గా నియంత్రించకపోతే, అది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి (జఖణ) దారితీస్తుందంటున్నారు నిపుణులు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, అవి కిడ్నీలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తాయని చెబుతున్నారు . దీనివల్ల కిడ్నీలు వ్యర్థాలను వడపోసే సామర్థ్యాన్ని కోల్పోతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలూ కనిపించవని తెలియజేస్తున్నారు. అందుకే, చాలా మందికి తమ కిడ్నీలు దెబ్బతింటున్నాయని తెలియదని వివరిస్తున్నారు. సాధారణ మూత్ర, రక్త పరీక్షల ద్వారా కిడ్నీ సమస్యలను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చని సూచిస్తున్నారు. మధుమేహం ఉన్నవారికి మూత్రపిండాల వైఫల్యం, అథెరోస్క్లెరోటిక్ హృదయ సంబంధ వ్యాధులు, గుండె వైఫల్యం, అకాల మరణాలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ాుఎవతీఅఝఱఅ ఱఝఎ్వవం ాుంంశీఎఱష్ఱశీఅ అధ్యయనం పేర్కొంది.

### సోడియం స్థాయిలు కిడ్నీలపై ప్రభావం :

క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడంతో పాటు, జీవనశైలిలో మార్పులు కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా, ఉప్పు వినియోగంపై శ్రద్ధ వహించాలని చెబుతున్నారు. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది కిడ్నీ వ్యాధికి ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రోజుకు 5 గ్రాముల (సుమారు ఒక టీస్పూన్) కంటే తక్కువ ఉప్పు మాత్రమే తీసుకోవాలని ఔశీతీశ్రీస ఎఝశ్రీష్ట్ర ాతీస్త్రుఅఱఓ్ఱశీఅ అధ్యయనం పేర్కొంది. కానీ, చాలా మంది ప్రాసెస్ చేసిన ఆహారాల ద్వారా తెలియకుండానే ఎక్కువ ఉప్పు తీసుకుంటున్నారని తెలిపింది.

### వీటిలో సోడియం ఎక్కువగా ఉంటుంది :

ప్రాసెస్ చేసిన స్నాక్స్ డబ్బాలో నిల్వ ఉంచిన పదార్థాలు బ్రెడ్, చీజ్ ఫాస్ట్ ఫుడ్ తక్కువ సోడియం ఎలా తీసుకోవాలి : లేబుల్ చదవండి : ప్యాక్ చేసిన ఆహార పదార్థాలను కొనేటప్పుడు వాటిలో ఎంత సోడియం ఉందో చూసి, తక్కువ సోడియం ఉన్నవాటిని ఎంచుకోవాలంటున్నారు నిపుణులు. ఇంట్లోనే వండుకోండి : తాజా పదార్థాలతో ఇంట్లో వంట చేయడం వల్ల ఉప్పు స్థాయిలను మనం నియంత్రించవచ్చని చెబుతున్నారు. ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండండి : తాజా పండ్లు, కూరగాయలు, లీన్ మీట్, తృణధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయాలను వాడండి: రుచి కోసం ఉప్పునకు బదులుగా మూలికలు, మసాలా దినుసులను వాడండి. ఈ క్రమంలో ఉప్పు తగ్గించడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది. తద్వారా కిడ్నీలపై ఒత్తిడి తగ్గి వ్యాధి తీవ్రత తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మేం భారత్‌కు వెళ్లం వరల్డ్ కప్‌లో మా మ్యాచ్?లు షిఫ్ట్ చేయండి బంగ్లాదేశ్ బోర్డు లేఖ

బంగ్లాదేశ్- భారత్ క్రికెట్?లో మదురుతున్న వివాదం- వరల్డ్?కప్? కోసం భారత్?కు వచ్చేందుకు బంగ్లా విముఖత- వేదికలు మార్చాలని ఐసీసీకి లెటర్!



బంగ్లాదేశ్? పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్?ను ఐపీఎల్? నుంచి తప్పించడంతో వివాదం ముదిరింది. వచ్చే నెలలో భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్?కప్ కోసం తమ జట్టును ఇక్కడికి పంపేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిరాకరించింది. ఈ మేరకు తాజాగా జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. తమ జట్టు మ్యాచ్?లను భారత్?లో కాకుండా శ్రీలంకకు షిఫ్ట్ చేయాలని ఐసీసీకి అధికారికంగా లేఖ రాసినట్లు బంగ్లా బోర్డు పేర్కొంది. అయితే ప్రస్తుతానికి బీసీసీఐ అధికారికంగా ఈ వివాదంపై ఇంకా స్పందించలేదు. గత 24 గంటల్లో జరిగిన పరిణామాలను తాజాగా జరిగిన సమావేశంలో బోర్డు క్షణ్ణంగా సమీక్షించింది. భారత్?లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బంగ్లాదేశ్ ప్లేయర్లను అక్కడికి పంపవద్దని ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు వచ్చాయి. అందుకే మా ఆటగాళ్ల భద్రత దృష్టిలో ఉంచుకొని రాబోయే ప్రపంచకప్? కోసం బంగ్లా జట్టును భారత్?కు పంపవద్దని నిర్ణయించుకున్నాంః అని బీసీబీ ఓ స్టేట్?మెంట్ రిలీజ్ చేసింది. తమ దేశానికి చెందిన ఆటగాళ్లు, అధికారుల భద్రత, శ్రేయస్సు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీబీ పేర్కొంది. ఃభారత్?లో జరగాల్సిన మా మ్యాచ్?ల వేదికలను మార్చే అంశాన్ని పరిశీలించాలని ఐసీసీకి మా తరఫున రిక్వెస్ట్ పంపించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో మా అభ్యర్థనను ఐసీసీ అర్థం చేసుకుని, ఈ వ్యవహారంపై తక్షణమే స్పందిస్తుందని మేం ఆశిస్తున్నాంః అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే తమ క్రికెట్ బృందాన్ని భారత్?కు పంపొద్దని డైరెక్టర్ల సమావేశంలో బీసీబీ నిర్ణయం తీసుకున్నట్లు అంతకుముందే అక్కడి స్థానిక మీడియా పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కాసేపటికే దీన్ని అధికారికంగా బంగ్లా బోర్డు ధ్రువీకరించింది.

### ఐసీసీ మారుస్తుందా?

ముస్తాఫిజుర్?ను తప్పించిన ఐపీఎల్? భారత డొమెస్టిక్ లీగ్. ఈ టోర్నీకి సంబంధించి విషయాల్లో బీసీసీఐదే ఫైనల్ డెసిషన్?గా ఉంటుంది. అయితే టీ20 వరల్డ్?కప్?ను నిర్వహించేది ఐసీసీ. ఇది అంతర్జాతీయ స్థాయిలో జరిగే మెగా టోర్నమెంట్. ఒక్కరి రిక్వెస్ట్? మేరకు షెడ్యూల్?లో మార్పులు, వేదికలు షిఫ్ట్ చేయడం దాదాపు అసాధ్యం! అందుకే బంగ్లాదేశ్ అభ్యర్థించినంత మాత్రానా అంత ఈజీగా ఐసీసీ షెడ్యూల్?లో మార్పులు చేయడం కష్టమేనని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరి బీసీబీ రిక్వెస్ట్?కు ఐసీసీ ఎలా స్పందిస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, టోర్నీ ప్రారంభానికి ఇంకా నెల రోజులే సమయం ఉండడంతో మ్యాచ్ జరిగే వేదికలను షిఫ్ట్ చేయడం అసాధ్యమని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఃఒకరి ఇష్టానుసారం వేదికలను మార్చలేరు. ప్రయాణపరంగానూ అనేక ఇబ్బందులు ఉంటాయి. బంగ్లాదేశ్‌తో ఆడే ఇతర జట్ల గురించి కూడా ఆలోచించాలి. వాళ్ల విమాన టిక్కెట్లు, హెూటళ్లు ఇప్పటికే బుక్ కూడా అయ్యాయి. టోర్నీలో లీగ్ దశలో రోజూ మూడేసి మ్యాచ్‌లు ఉంటాయి. ఇందులో ఒకటి శ్రీలంకలో జరుగుతుంది. బ్రాడ్‌కాస్టింగ్ విషయంలోనూ సమస్యలొస్తాయి. అందుకే మ్యాచ్‌ల తరలింపు అనుకున్నంత ఈజీ కాదుః అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. 20 ప్రపంచ కప్?లో బంగ్లాదేశ్ ఆడాల్సిన గ్రూప్ దశ మ్యాచ్?లు బంగ్లాదేశ్ జం వెస్టిండీస్ - ఫిబ్రవరి 07 - ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా బంగ్లాదేశ్ జం ఇటలీ - ఫిబ్రవరి 09 - ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా బంగ్లాదేశ్ జం ఇంగ్లాండ్ - ఫిబ్రవరి 14 - ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా బంగ్లాదేశ్ జం నేపాల్ - ఫిబ్రవరి 17 - వాంఖడే స్టేడియం, ముంబయి వరల్డ్?కప్?నకు బంగ్లాదేశ్ జట్టు లిట్టన్ కుమార్ దాస్ (_ప్టెన్), మహ్మద్ సైఫ్ హసన్ (వైస్ _ప్టెన్), తాంజిద్ హసన్, మహ్మద్ పర్వేజ్ హెుస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హెుస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షేక్ మెహిదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తాంజిమ్ హసన్ షకీబ్, తస్కిన్ అహ్మద్, ఎమ్?డీ సైఫుద్దీన్, షరీఫుల్ ఇస్లాం

# టెస్టుల్లో కమ్?బ్యాక్ ఇచ్చేందుకు గిల్ ఃమాస్టర్ ప్లాన్ః _ప్టెన్? డిమాండ్?కు దీ గ్రీన్ సిగ్నల్!

ఏడాదిలో సొంతగడ్డపై రెండు వైట్‌వాష్‌లు - అప్రమత్తమైన టెస్ట్ _ప్టెన్ శుభ్‌మన్ గిల్ - ఇకపై ప్రతి సిరీస్‌కు ముందు అలా చేయాల్సిందేనని డిమాండ్ - గంభీర్ మద్దతు!



సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఘోర పరాభవం తర్వాత భారత టెస్టు _ప్టెన్ శుభ్‌మన్ గిల్ అప్రమత్తమయ్యాడు. టెస్టు క్రికెట్‌లో భారత జట్టు మళ్లీ విజయాల బాట పట్టి, మళ్లీ వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్? ఫైనల్?లో రేసులోకి వచ్చేందుకు ఒక కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చాడు. ఇకపై ప్రతీ టెస్టు సిరీస్‌కు ముందు కనీసం 15 రోజుల పాటు ప్రాక్టీస్ క్యాంప్?లు నిర్వహించాలని సూచించాడు. జట్టు సన్నద్ధత లోపమే ఓటములకు కారణమని గుర్తించిన గిల్, ఈ మేరకు బీసీసీఐకి సూచించాడు. గిల్ ప్రతిపాదనకు బోర్డు కూడా సానుకూలంగా స్పందించింది. టెస్టు క్రికెట్ ప్లానింగ్‌లో _ప్టెన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

### ఏడాదిలో రెండు ఎదురు దెబ్బలు

ఇటీవల కాలంలో భారత జట్టు టెస్టుల్లో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. నవంబర్ 2025లో సొంతగడ్డపై జరిగిన సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ చిత్తుగా ఓడింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను సఫారీలు 2- 0తో క్లీన్ స్వీప్ చేశారు. అంతకుముందు 2024 చివర్లో న్యూజిలాండ్ చేతిలోనూ భారత్ 3- 0తో వైట్‌వాష్ అయ్యింది. ఇలా ఏడాది వ్యవధిలోనే సొంతగడ్డపై రెండు సార్లు వైట్‌వాష్ అవ్వడం భారత క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఈ ఓటములే గిల్‌ను ఆలోచనలో పడేశాయి.

### గిల్ డిమాండ్ ఏంటి?

గిల్ తన విజన్‌ను స్పష్టంగా సెలెక్టర్లకు, బోర్డుకు వివరించాడు. cటెస్టు సిరీస్ ఆడాలంటే దానికి తగ్గ ప్రాక్టీస్ చాలా అవసరం. ఐదు రోజుల పాటు సాగే టెస్టు ఫార్మాట్ కోసం ఆటగాళ్లు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉండాలి. అందుకే రెడ్ బాల్ క్రికెట్ కోసం ప్రతీ సిరీస్‌కు ముందు 15 రోజుల క్యాంప్ కచ్చితంగా ఉండాలి. ఈ సమయంలో ఆటగాళ్లు తమ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందిc అని గిల్ తన ఆలోచనను బోర్డుకు సూచించాడు.

### సమయం లేకపోవడమే సమస్య

కొంతకాలంగా ఎదురవుతున్న ఓటములకు ప్రధాన కారణం సిరీస్?ల షెడ్యూలే అని గిల్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందు భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించింది. అక్కడ వైట్ బాల్ క్రికెట్ (వన్డేలు, టి20లు) ఆడి నేరుగా భారత్ వచ్చింది. ఆసీస్ పర్యటన ముగిసిన తర్వాత, కేవలం నాలుగు రోజుల్లోనే సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు బరిలోకి దిగింది. ఇంత తక్కువ సమయంలో ఒక ఫార్మాట్ నుంచి మరో ఫార్మాట్‌కు మారడం ఆటగాళ్లకు కష్టంగా మారింది. అందుకే ఇకపై షెడ్యూల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని గిల్ కోరుతున్నాడు.

### _ప్టెన్‌కు పగ్గాలు

సీనియర్ల రిటైర్మెంట్ తర్వాత జట్టు పరివర్తన దశలో ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి దిగ్గజాలు రిటైర్ అయ్యాక గిల్ పగ్గాలు చేపట్టాడు. ఇప్పుడు జట్టుకు గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అందుకే బీసీసీఐ కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. _ప్టెన్ అడిగినట్లుగా 15 రోజుల క్యాంప్‌లు ఏర్పాటు చేయడానికి బోర్డు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. cగిల్ ఇప్పుడు చాలా పరిణతితో ఆలోచిస్తున్నాడు. తన విజన్‌ను స్పష్టంగా చెబుతున్నాడు. ఇది భారత క్రికెట్‌కు మంచిదిc అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు.

### గంభీర్ మద్దతు

గతేడాది దక్షిణాఫ్రికా సిరీస్ అనంతరం టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించాడు. సన్నద్ధత లేకపోవడమే ఓటమికి కారణమని, షెడ్యూలింగ్ కూడా ఫలితాలపై ప్రభావం చూపుతుందని గంభీర్ అభిప్రాయపడ్డాడు. తాజాగా గిల్? కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాడు. దీనికి గంభీర్ మద్దతుగా ఉన్నట్లు తెలిసింది. ?

### గిల్ ట్రాక్ రికార్డ్

_ప్టెన్‌గా గిల్ ప్రదర్శన ఓ మాదిరిగానే ఉంది. _ప్టెన్?గా అరంగేట్ర సిరీస్? ఇంగ్లాండ్ పర్యటనలో గిల్ అద్భుతంగా రాణించాడు. సిరీస్‌ను టీమ్‌ఇండియా 2- 2తో డ్రాగా ముగించింది. ఈ సిరీస్?లో బ్యాట్?తోనూ రాణించిన గిల్ 754 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలిచాడు. ఆ తర్వాత సొంతగడ్డపై అక్టోబర్?లో వెస్టిండీస్‌పై 2- 0తో ఘన విజయం సాధించాడు. కానీ సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఘోర ఓటమి మాత్రం అతన్ని తీవ్రంగా కలవరపెట్టింది.

### ఆరు నెలల గ్యాప్

ప్రస్తుతానికి భారత జట్టుకు టెస్టు మ్యాచ్‌లు లేవు. ఈ ఏడాది జూలై వరకు భారత్ టెస్టులు ఆడదు. జులైలో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. అక్కడ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. అప్పటిలోపు లోపాలను సరిదిద్దుకుని, కొత్త విధానాలతో మళ్లీ విజయాల బాట పట్టాలని గిల్ సేన భావిస్తోంది.

# ఈ ఫుడ్ అతిగా తింటున్నారా? సెకండ్ బ్రెయిన్? దెబ్బతింటుందట!

- తీపి పదార్థాలతో గట్ హెల్త్ నాశనమవుతుందంటున్న నిపుణులు పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పక చేయాలని సూచన



మనసు ఎఫెక్ట్?? అయితే స్టమక్? అప్?సెట్ అవుతుంది! స్టమక్? ఇబ్బందిగా ఉంటే మనసు అన్? ఈజీగా ఉంటుంది! ఇవి రెండూ ఇంటర్? లింక్డ్?. మన మెదడులో ఒక ఆలోచన వస్తే ఫస్ట్ స్పందించేది పొట్ట మాత్రమే. అందుకే ఆందోళన, ఒత్తిడికి లోనైనప్పుడు కడుపు ఇబ్బందిగా మారుతుంది. ఈ కారణంగానే పొట్టను cసెకండ్? బ్రెయిన్?cగా వ్యవహరిస్తుంటారు. అలాంటి పొట్ట విషయంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని నిపుణులు చెబుతున్నారు. కేవలం నోటి రుచికోసం ఏదిపడితే అది ఎడాపెడా తినేసి పొట్ట ఆరోగ్యాన్ని దెబ్బతిస్తుంటారని అంటున్నారు. తద్వారా మానసిక ఆరోగ్యాన్ని కూడా ఎఫెక్ట్? చేసుకుంటూ ఉంటారని చెబుతున్నారు. అందుకే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి cసెకండ్? బ్రెయిన్?c చక్కగా కాపాడుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని ఆహార పదార్థాలు పొట్ట ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, వాటికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### చ్కెర పదార్థాలు :

పొట్టలో మంచి బ్యాక్టీరియాతో పాటు చెడు బ్యాక్టీరియా కూడా ఉంటుంది. మనం తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో మంచి బ్యాక్టీరియా కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, షుగర్ అధికంగా ఉండే పదార్థాలను తీసుకోవడం వల్ల పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు నష్టం కలిగి, చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని వివరిస్తున్నారు. దీనివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. చెడు బ్యాక్టీరియా వల్ల గ్యాస్, అల్సర్లు వంటి సమస్యలు వస్తుంటాయని చెబుతున్నారు. కాబట్టి, పొట్టలోని బ్యాక్టీరియా సమతుల్యతను దెబ్బ తీసే రిఫైన్డ్ షుగర్, చ్కెర ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిదని సలహా ఇస్తున్నారు.

### కృత్రిమ చ్కెరలు :

చ్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచిది కాదని, కొంతమంది వాటికి బదులుగా కృత్రిమ చ్కెరలను ఆహారంలో చేర్చుకుంటారు. కానీ, ఇవి రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఇలా పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపించడమే కాకుండా పొట్టలోని మంచి బ్యాక్టీరియాను అసమతుల్యం చేస్తాయని చెబుతున్నారు. కాబట్టి, వీటికి కూడా దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు. సింథటిక్ స్వీటెనర్లు, సహజ స్వీటెనర్లు రెండూ పేగుల్లోని మైక్రోబయోటా కూర్పుపై ప్రభావం చూపుతాయని అధ్యయనం పేర్కొంది.

### ఎక్కువగా ఫ్రై చేస్తే :

చాలా మంది ఎక్కువగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలను తినడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఇవి జీర్ణమవ్వడానికి అధిక సమయం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దానివల్ల పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం పడుతుందని అంటున్నారు. కాబట్టి, వేపుడు ఆహారాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

### అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ :

కొంతమంది ప్యాకేజ్డ్ ఫుడ్ తినడానికి ఇష్టపడుతుంటారు. ఈ క్రమంలో మైదాలు, కృత్రిమ చ్కెరలూ, హానికరమైన కొవ్వులూ ఉండే ఆహారం తింటుంటారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా తగ్గి, చెడు బ్యాక్టీరియా పెరిగిపోతుందట. దీని వల్ల పేగులపై అదనపు భారం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటికి కూడా దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు. కొన్ని ఎమల్సిఫైయర్లు, స్వీటెనర్లు, రంగులు, మైక్రోపార్టికల్స్, నానోపార్టికల్స్.. గట్ మైక్రోబయోమ్ ను దెబ్బతీసి, పేగు వాపునకు కారణం అవుతాయని చీ్ఱఅశీఝ్రీ ాఅఎత్ఝతీఎ శీట వీవఎఅఎఱఅవ అధ్యయనం పేర్కొంది.

### గట్ హెల్త్? కోసం :

పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే పైన చెప్పిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండడంతోపాటు రోజూవారీ జీవనశైలిలో కూడా మార్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు.

### యోగా :

పొట్ట ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా వీరభద్రాసనం, త్రికోణాసనం, శలభాసనం, మలాసనం, ఉష్ట్రాసనం, పవనముక్తాసనం వంటివి ఎంతో ఉపకరిస్తాయంటున్నారు నిపుణులు.

### ఒత్తిడి నిర్వహణ :

మనసులో ఒత్తిడి పెరిగితే, వెంటనే జీర్ణవ్యవస్థలో అసౌకర్యంగా కనిపిస్తుందని ఝతీఝతీఎ ఎఝశ్రీష్ట్రఎాబఎశ్రీఅంష్ట్రఅఅస్త్ర అధ్యయనం పేర్కొంది. మానసిక ఒత్తిడి వల్ల అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లు పెరుగుతాయని, ఇవి విరేచనాలు, మలబద్ధకం, కడుపు నొప్పి, గుండెల్లో మంట వంటి సమస్యలకు కారణం అవుతాయని తెలిపింది.

### మంచి కొవ్వులు :

ఎక్?స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, నెయ్యి, కొబ్బరి నూనె, నువ్వుల నూనె మొదలైనవి మంచి కొవ్వుల్ని అందిస్తాయని తెలియజేస్తున్నారు.

### ఉపవాసం :

వారానికోసారి చేసే పరిపూర్ణ ఉపవాసం కావచ్చు, నిత్య జీవితంలో భాగం చేసుకునే ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ కావచ్చు.. ఇలా ఏదో ఓ రూపంలో పొట్టకు శ్రమ తగ్గించడం మంచిదంటున్నారు.

### నడక :

నడకకూ, పొట్ట ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే తిన్న వెంటనే కూర్చోవడం లేదా పడుకోవడం లాంటివి చేయకుండా కనీసం 15 నిమిషాలు అటూ ఇటూ తిరగడం మంచిదని సూచిస్తున్నారు.

### చిరుధాన్యాలు :

చవకైన సూపర్?ఫుడ్ చిరుధాన్యాలే. సామలు, కొర్రలు, రాగులు మొదలైన వాటిని బ్రేక్?ఫాస్ట్?, లంచ్?, స్నాక్స్?, డిన్నర్.. ఇలా ఎందులో అయినా ఉపయోగించుకోవచ్చని సలహా ఇస్తున్నారు ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం టెలికాస్ట్?పై నిషేధం విధించిన ప్రభుత్వం

సంచలన నిర్ణయం తీసుకున్న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం- ముస్తాఫిజుర్??ను ఐపీఎల్? నుంచి తొలగించడంతో లీగ్ మ్యాచ్?లు అక్కడ ప్రసారంపై నిషేధం విధింపు- ఉత్తర్వులు జారీ!



బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్?ను ఐపీఎల్? నుంచి తొలగించడంతో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జరగబోయే ఐపీఎల్ మ్యాచ్?లను తమ దేశంలో ప్రసారం చేయబోమని నిరవధికంగా నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు బంగ్లాదేశ్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 2026 ఐపీఎల్?కు సంబంధించిన ప్రమోషన్స్, మ్యాచ్?లు బంగ్లాలో ప్రసారం కావు! అయితే కొద్ది రోజులుగా భారత్- బంగ్లాదేశ్? మధ్య దౌత్యపరమైన వివాదం ముదురుతోంది. టీ20 వరల్డ్?కప్?లో ఆడేందుకు తమ జట్టును భారత్?కు పంపబోమని బంగ్లాదేశ్ చెప్పిన మరుసటి రోజే ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. వచ్చే నెలలో జరగనున్న వరల్డ్?కప్?లో బంగ్లాదేశ్ జట్టు భారత్?లో ఆడాల్సిన మ్యాచ్?లను శ్రీలంకకు షిఫ్ట్ చేయాలని కోరుతూ ఐసీసీకి బీసీబీ లేఖ రాసింది. దీనిపై ఐసీసీ స్పందించాల్సి ఉంది. అటు బీసీసీఐ మాత్రం బంగ్లాదేశ్ నిర్ణయంపై అధికారికంగా ఇప్పటిదాకా స్పందించలేదు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఏం చెప్పింది? ః2026 మార్చి 26 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ కోసం బంగ్లాదేశ్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి రిలీజ్ చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు మా దృష్టికి వచ్చింది. భారత క్రికెట్ బోర్డు ఈ నిర్ణయానికి సరైన లేదా సమర్థనీయమైన కారణాన్ని ఇప్పటివరకూ మాకు వివరించలేదు. ఈ నిర్ణయం బంగ్లా ప్రజలలో కోపాన్ని కలిగించింది. అందుకే ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం గురించి ఈ నిర్ణయం తీసుకున్నాం. తదుపరి నోటీసు వచ్చే వరకు అన్ని ఐపీఎల్?కు సంబంధించిన ఈవెంట్‌లు, ప్రమోషన్స్, మ్యాచ్?ల టెలికాస్ట్?ను నిలిపివేయాలని నిర్ణయించుకున్నాంః అని బంగ్లా ప్రభుత్వం పేర్కొంది. భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య కొంతకాలంగా దౌత్యపరమైన ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో బీసీసీఐ ఆదేశాల మేరకు కేకేఆర్ తమ జట్టు నుంచి ముస్తాఫిజుర్?ను రిలీజ్ చేసింది. దీనికి ప్రతి చర్యగా, వచ్చే నెలలో జరాగాల్సిన వరల్డ్?కప్?లో పాల్గొనేందుకు భారత్?కు తాము రాకూడదని నిర్ణయించుకున్నట్లు బంగ్లా బోర్డు ఆదివారం అధికారికంగా స్పష్టం చేసింది. ఇది జరిగిన కొద్ది గంటల్లోనే ఐపీఎల్ ప్రసారాలను తమ దేశంలో నిషేధిస్తున్నట్లు సోమవారం ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ఐపీఎల్ వేలానికి ముస్తాఫిజుర్‌ను అందుబాటులో ఉంచాలని బీసీసీఐ తమను కోరిందని, కానీ, అతడిని ఇప్పుడెందుకు కేకేఆర్ నుంచి రిలీజ్ చేసిందో వివరించాలంటూ భారత బోర్డుకు బీసీబీ లేఖ రాసింది. జట్టు ప్రకటన ఈ వివాదాలు కొనసాగుతున్న వేళ

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు...

ప్రిన్సిపల్ ( ఎఫ్ ఏ సి) ఉషా...




మంథని/**ఆకాంక్ష జనవరి 23:** మంథని ప్రభుత్వ కళాశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సీ ఉషా అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో కాలానికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, మౌలిక సదుపాయాల కల్పన,పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, యోగ, ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉదయం సాయంత్రం సమయంలో సైతం స్టడీ అవర్స్ చేపడుతున్నామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు కళాశాలకు వెళ్లే బదులు ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కళాశాల నుండి గుండోజు శ్రీజ జిల్లాలో మొదటి స్థానం సాధించిదన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులను వినియోగించుకొని విద్యార్థులు తమ సామర్థ్యాలకు మెరుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్ , దీపారాణి సిబ్బంది అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వెంకన్న స్వామి కళ్యాణం...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** మాఘ మాసం వసంత పంచమి శుక్రవారం శుభ ఘడియన వెంకన్న స్వామి అలివేలు మంగతో మనువాడిన దృశ్యం భక్తజనులను అమితానందంతో భక్తిపారవశ్యంతో మంత్రముగ్ధులను చేసింది. బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని అలర్మేల్మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయము రెండవ తిరుపతిగా ప్రాశస్తిని సంతరించుకున్నది. ఈనెల 20వ తేదీ నుండి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నిత్య పూజా కైంకర్యాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో, స్వామి వారి ఊరేగింపులతో గ్రామం ప్రత్యేకతను సంతరించుకున్నది.మాఘమాసం వసంత పంచమి రోజైనా శుక్రవారం నాడు దేవాలయ ప్రాంగణంలో సుందరంగా అలంకరించిన మండపానికి స్వామి అమ్మవార్లను ఆనంద డోలికల్లో ఊరేగుతూ తొడ్కోని న వచ్చారు. దేవాలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, గ్రామ పెద్దలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తజనులతో మండపం కిటకిటలాడిపోయింది. పూజారులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పెళ్లి క్రతువులో మంత్రోచ్చారణల మధ్య ఆద్యంతం భక్తజనులను కట్టిపడేసింది. అలివేలుమంగా వెంకటేశ్వర స్వామి వారి పెళ్లి మంత్రాలను అయ్యవార్లు విడమరిచి చెబుతూ పెళ్లి తంతును ఘనంగా జరిపించారు. కార్యక్రమం జరుగుతున్న ఆద్యంతం భక్తజనులకు రెండు కనులు చాలలేదంటే అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా భక్తి పరవశంతో భక్తజనులు ఆటపాటలు స్వామివారి కళ్యాణానికి కొత్త వెలుగులు తీసుకువచ్చాయి. అలివేలు మంగయ్య అలివేలు మంగ సమే తుడైన వెంకటేశ్వర స్వామిని తనివి తీర దర్శించుకొని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఆలయ నిత్య సేవకుడు జున్ను శేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి రంగారావు, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు వస్పరి శివుడు, గాడి సురేందర్, సొప్పరి బాలస్వామి, జగన్, పెద్ద కురుమయ్య, గోవింద జగదీశ్వర్, రవీందర్ రెడ్డి, తదితర పెద్దలు పాల్గొన్నారు.



## క్షయరోగులను సందర్శించిన రాష్ట్ర బృందం...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** నాగర్ కర్నూలు జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తుల మందుల సేకరణ, వ్యాధి నయమైన వారి వివరాల సేకరణ కోసం శుక్రవారం నాడు ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారు డాక్టర్ శ్రీ ఘన సందర్శించారు. నయం అయిన క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడానికి సెంట్రల్ టీబీ డివిజన్ ఆదేశానుసారము రాష్ట్రం నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారు డాక్టర్ శ్రీ ఘన, క్షయ నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ శుక్రవారం నాడు వివిధ ప్రాంతాలలో సందర్శించారు. నాగర్కర్నూల్ పట్టణంలోని ఈదమ్మ గుడి కాలనీలో నివసిస్తున్న అలివేల కుటుంబ సభ్యులను వారు కలిసి వివరాలను సేకరించారు. మందులు వాడిన వివరాలు, ఇప్పుడున్న ఆరోగ్య పరిస్థితి గురించి వారు విచారించారు. అనంతరము కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో పర్యటించి వ్యాధిగ్రస్తులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులతో ఆధారాలను తెప్పించారు. సలహాదారు డాక్టర్ శ్రీ ఘన మందులు వాడుతున్న వారికి, మందులు వాడి నయమైన వారికి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులైన ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పూర్తి కాలం చికిత్స తీసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను, మందులు వాడిన వివరాలను నిక్షయ్ పోర్టల్ లో పొందు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారుల వెంట టీబీ ట్రీట్మెంట్ ఆఫీసర్ మిన్హాజ్ టీబీ సూపర్వైజర్లు శ్రీనివాసులు, ఆరిఫ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్ మేషక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన వసతులు....

ప్రిన్సిపల్ స్వామి...






నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 23:** ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వామి స్పష్టం చేశారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య కమిషనరేట్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవలు, కళాశాలలో కల్పిస్తున్న అవకాశాలు, విద్యార్థులపై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని, ఇంటి వద్ద క్రమశిక్షణతో చదివించే విధంగా చూడాలని కోరారు.బైపీసీ, ఎంపీసీ విద్యార్థులకు ఎంసెట్, జేఈఈ పరీక్షలకు అవసరమైన మెటీరియల్తో పాటు ప్రత్యేక కోచింగ్ తరగతులు కళాశాలలోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భద్రత, పర్యవేక్షణ కోసం ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎఫ్ఆర్ఎమ్ అటెండెన్స్ విధానం ద్వారా హాజరు వివరాలను తల్లిదండ్రులకు పూర్తిగా తెలియజేస్తున్నామని అన్నారు.జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సరైన విధంగా వినియోగించుకోవాలని, డబ్బుకు లొంగకుండా ప్రలోభాలకు లోనుకాకుండా విజ్ఞతతో ప్రవర్తించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం సీనియర్ అధ్యాపకులు వి.మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదుల్లో బోధన అనంతరం ఇంటి వద్ద కూడా క్రమశిక్షణగా మెలుగుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాల అనంతరం సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదువుకుని మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, జీవితంలో ఉన్నత స్థానం సాధించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గోపి,బండి నరసింహ, ప్రవీణ్తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాధాన్యత ఇవ్వాలి...

పద్మశాలి సంఘం నేతల హెచ్చరిక...

పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 23:** పెద్దపల్లి జిల్లాలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పద్మశాలీలు తమ రాజకీయ సత్తా చాటాలని,జనాభా ప్రాతిపదికన అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పద్మశాలీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసరి ఉష, మరియు అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాధం సంయుక్తంగా డిమాండ్ చేశారు.శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో పద్మశాలీలు సుమారు 15 లక్షల జనాభాతో సామాజికంగా,ఆర్థికంగా బలమైన శక్తిగా ఉన్నారని నాయకులు గుర్తుచేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలీలు రాజకీయ అధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పర్యటిస్తూ తమ సామాజిక వర్గాన్ని రాజకీయంగా చైతన్య పరుస్తున్నామని,ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలిచిన పద్మశాలి బిడ్డలు తమ సత్తా చాటారని వారు కొనియాడారు.కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలు పద్మశాలీలు అధికంగా ఉన్న వార్డులలోతప్పనిసరిగా కౌన్సిలర్, కార్పొరేటర్ మరియు మేయర్, చైర్మన్ పదవులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఒకవేళ రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే,స్వతంత్ర అభ్యర్థులుగానైనా బరిలోకి దిగి గెలిచేందుకు తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.మేము కేవలం ఓట్లు వేసేవారమే కాదు,అభ్యర్థులను గెలిపించే లేదా ఓడించే శక్తి మా దగ్గర ఉంది అని వారు హెచ్చరించారు. రాజకీయంగా ఎదగకపోతే భవిష్యత్తు తరాలకు అన్యాయం జరుగుతుందని, అందుకే వార్డు స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు ప్రతి చోటా పద్మశాలీలు పోటీ చేసి తమ నాయకత్వాన్ని నిరూపించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.అఖిల భారత పద్మశాలి సంఘం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అభ్యర్థులకు కాలికి చక్రాలు కట్టుకుని అండగా నిలుస్తాయని వారు భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిలభారత పద్మశాలి మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు,అఖిలభారత జనరల్ సెక్రెటరీ వనం విశ్వనాథ్,జిల్లా యకులు కొండి సతీష్,గాజుల రమేష్, డివిఎస్. మూర్తి,బూర్ల దణజయ,ఆడెపు సుధాకర్,మిట్టపల్లి శ్రీనివాస్,కనం రవీందర్, మిట్టపల్లి శ్రీహరి,బూర్ల లక్ష్మి నారాయణ,గోలి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం కోసం బీఆర్ఎస్లో అంతర్గత పోరు....

రామగుండం బీఆర్ఎస్లో మాజీ

ఆర్జీ1 జీఎం ఎంట్రీతో చిచ్చు...

వలస నాయకత్వంపై అసంతృప్తి రామగుండం

బీఆర్ఎస్లో పెరుగుతున్న విభేదాలు...

కార్మిక సంఘం నేతల మద్దతుతో మేయర్

బరిలో మరో కార్మిక సంఘం నేత...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 23:** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర రాజకీయ గందరగోళం నెలకొంది. మాజీ ఆర్జీ1 జీఎం కల్వల నారాయణ వంతనాలు జరుపుతూ మేయర్ పదవిపై ఆసక్తి చూపుతుండటంతో పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ఒక వైపు మాజీ జీఎం మేయర్ బరిలో నిలవడానికి ప్రయత్నిస్తుండగా, మరో వైపు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడు పోటీకి సిద్ధమవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది.రామగుండం పట్టణ రాజకీయాల్లో కార్మిక సంఘాలకు ఎప్పటి నుంచో కీలక పాత్ర ఉంది. ఈ నేపథ్యంలో మేయర్ పదవిపై కార్మిక సంఘాల నాయకులు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇటీవల వలస నాయకత్వాన్ని తీసుకురావాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. సొంత పార్టీ నేతలకు అవకాశాలు ఇవ్వకుండా బయటి నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న భావన బలపడుతోంది.మాజీ ఆర్జీ1 జీఎం మేయర్ పీఠం కోసం ప్రయత్నాలు చేస్తుండటం కొంతమంది నేతలకు ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ఇప్పటికే పార్టీ కోసం సంవత్సరాలుగా పనిచేసిన స్థానిక నాయకులను పక్కనపెట్టి,కొత్త సమీకరణలు తెస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో మరో కార్మిక సంఘం నాయకుడు కూడా మేయర్ బరిలోకి దిగుతుండటంతో పోటీ త్రిముఖంగా మారే పరిస్థితి కనిపిస్తోంది.టీబీజీకేఎస్కు చెందిన మరో కార్మిక సంఘం నాయకులు కూడా మేయర్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. సదురు కార్మిక సంఘం నాయకుడికి మద్దతుగా కార్మిక సంఘం నేతలు బహిరంగంగా నిలవడంతో పార్టీలో వర్గాల మధ్య విభేదాలు స్పష్టంగా బయటపడుతున్నాయి. ఈ పరిణామాలతో మేయర్ పీఠం కోసం ఆశలు పెట్టుకున్న పలువురు బీఆర్ఎస్ నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.రామగుండం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న ఈ అయోమయ పరిస్థితి స్థానిక రాజకీయాలను వేడెక్కిస్తోంది. పార్టీ అధిష్టానం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే పరిస్థితి మరింత చేదుగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో సమన్వయం లేకపోవడం పార్టీకి నష్టం చేకూరుస్తుందనే ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.స్థానిక నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ ఒకవైపు, కార్మిక సంఘాల బలం మరోవైపు ఉండటంతో బీఆర్ఎస్ నాయకత్వం ఎటు తేల్చుకోలేని స్థితిలో ఉందని తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య రామగుండం మేయర్ పీఠం కోసం సాగుతున్న పోరు రానున్న రోజుల్లో మరింత ఉత్కంఠభరితంగా మారనుందని పట్టణంలో చర్చ సాగుతోంది.

## పీఎం శ్రీ పాఠశాలల్లో క్విజ్, స్పెల్‌బీ పోటీలు...



నాగర్కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 23:** నాగర్కర్నూల్ జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో క్విజ్, స్పెల్బీ పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో విషయ అవగాహన, సృజనాత్మకత పెరుగుతాయని, కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం మరింతగా పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇటువంటి పోటీల్లో చురుగ్గా పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ కిరణ్ కుమార్, స్థానిక ఎంఈఓ భాస్కర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం రాంజీ, శివప్రసాద్, జగదీశ్వర్ రెడ్డి, కృష్ణ కుమార్తో పాటు వివిధ పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని పెట్రోలుబంకుపై ఫిర్యాదు...

జియో సంస్థ తీరుపై ఆందోళన..



పెద్దపల్లిటౌన్/**ఆకాంక్ష జనవరి 23:** గ్రామపంచాయతి అనుమతి పొందకుండానే ఏర్పాటవుతున్న జియో పెట్రోలుపంపు పనులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన కిసాన్ సేవా కేంద్రం యజమాని పొదిల సదయ్య శుక్రవారం కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ, బంకు నిర్మాణం ఆపివేయాలని గ్రామ పంచాయతి నుండి నోటీసు ఇచ్చినప్పటికీ పనులు యధావిధిగా చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ పెట్రోలుబంకుకు 3వందల మీటర్ల దూరం ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదని, ఇదేవిషయమై హైకోర్టును ఆశ్రయించగా జనవరి 30లోగా నివేధిక సమర్పించాలని రామగుండం పోలీసు కమీషనరును ఆదేశించినట్లు తెలిపారు. జియో సంస్థ తీరుపట్ల సదయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు కల్పించుకొని పెట్రోలుబంకు ఏర్పాటును నిలిపివేయాలని ఫిర్యాదులో సదయ్య కోరారు.

## సహజ వ్యవసాయ శిక్షణ పథకం ముగింపు....




నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 23:** జాతీయ సహజ వ్యవసాయ పథకం కింద జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సహజ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. జిల్లాలో ఎంపికైన 30 మంది కృషి సఖిలకు పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శుక్రవారం పూర్తయ్యింది.ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు కొనసాగిన ఈ శిక్షణ కార్యక్రమంలో సహజ వ్యవసాయంలో పాటించాల్సిన వివిధ వ్యవసాయ పద్ధతులు, సాగు విధానాలు, సేంద్రియ ఇన్‌పుట్ల వినియోగం, మట్టి ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన కృషి సఖిలకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ పథకంలో భాగంగా జిల్లాలో 15 క్లస్టర్లను ఎంపిక చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఒక్కో క్లస్టర్ నుంచి 125 మంది రైతులకు కృషి సఖిల ద్వారా సహజ వ్యవసాయ పద్ధతులు అమలు చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. దీని ద్వారా జిల్లాలో మొత్తం 1875 ఎకరాలలో సహజ వ్యవసాయం సాగు చేసే దిశగా రైతులకు కృషి సఖిలు మార్గనిర్దేశం చేసి తోడ్పడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, పథకం సలహాదారు శ్రీనివాస్ కుమార్, వ్యవసాయ అధికారి శశిప్రియతో పాటు కృషి సఖిలు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు వస్తే తప్ప తనిఖీలు చేయడంలేదనే విమర్శలు...

స్వీట్స్ తయారీలో పాటించని నాణ్యతా ప్రమాణాలు..

పురుగులు పడిన స్వీటీ పదార్థాలు వాడకం..

ఆకర్షణ కోసం హానికరమైన రసాయనాలు మిక్సింగ్.




ఉప్పల్/**ఆకాంక్ష జనవరి 23:** ఉప్పల్ పరిసర ప్రాంతం లో పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్న స్వీట్ షాప్ లు. ముఖ్యం గా ఉప్పల్ రామంతాపూర్ లో గటనే దీనికి ముఖ్య ఉదాహరణ.పిల్లలతోపాటు పెద్దలు అమితంగా ఇష్టపడే మిఠాయిల (స్వీట్ల) తయారీలో కొందరు వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు.ఉప్పల్ మండల కేంద్రాల్లో కొనసాగుతున్న షాపుల్లో నాణ్యమైన స్వీట్స్ను తయారీ చేయకుండా కల్తీమయం చేస్తున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదనేది బహిరంగ రహస్యం.

### తనిఖీలు లేకనే నాణ్యత డొల్ల..

ఇటీవల స్వీట్స్ షాపులు పెరిగాయి. ఇళ్లలో తయారు చేసుకునే కంటే ఎక్కువగా దుకాణాల్లోనే స్వీట్స్ కొనుగోలు చేయడానికి జనం ఆసక్తి చూపుతున్నారు. కానీ పెరుగుతున్న ఆహార పదార్థాల దుకాణాలకు తగ్గట్టుగా ఫుడ్ సేఫ్టీ ఉద్యోగులు లేకపోవడం.. ఉన్న ఉద్యోగులు కూడా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు వస్తే తప్ప తనిఖీలు చేయడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాంతో స్వీట్ల తయారీ దుకాణాల్లో అపరిశుభ్రత, బూజు, పురుగులు, ఈగలు వాలినా, ఎలుకలు తిరుగుతున్నా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్వీట్స్ తినే గడువు ముగిసినా సంబంధిత యాజమానులు వాటిని తీసేయకుండా వినియోగదారులకు అంటగడుతున్నారు. వ్యాపారుల్లో మార్పు రావాలంటే సంబంధిత అధికారులు ప్రతినెలా ఆకస్మిక తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రతి నెల తనిఖీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## డీలర్ పిటిషన్‌పై సమగ్ర విచారణకు ఆదేశాలు...






GOVERNMENT OF TELANGANA
CIVIL SUPPLY DEPARTEMENT

Lr. No.CS3/168/2025, Office of the Collector (CS), Peddapalli Dt:- 19/11/2025

Sub:- Civil Supplies – Peddapalli District –PDS – Petition Filed by Sri V.Kishan Reddy FP Shop Dealer, Shop No.3612041 Godavarikhani Mandal Ramagundam Mandal, Peddapalli District –Request to furnish action taken Report- Reg

Ref:- A/o Sri V. Kishan Reddy S/o Keshav Reddy FP Shop Dealer at Godavarikhani, Ramagundum Mandal Dt:10/10/2025

I invite attention to the reference cited, where in Sri V. Kishan Reddy FP Shop Dealer, shop No.3612041 R/o Maruthinagar, Godavarikhani, Ramagundum Mandal has filed allegation petition against the Sandhupatla Bhavani Fair Price Shop Dealer, Shop No.3612052, at Godavarikhani Ramagundum Mandal with a request to taken necessary action in the matter.

In this regard it is to inform that, as per the clause 2(d) TS PDS (Control) order, 2016 the Revenue Divisional Officer is the appointing authority in respect of Fair Price Shop Dealer and as per clause 2(x) of TS PDS Control order, 2016 the Revenue Divisional Officer is the disciplinary authority in respect of fair price shop dealer in Peddapalli district.

Therefore, the Revenue Divisional Officer, Peddapalli may be requested to go through contents of the same and taken necessary action in the matter as per rules inforce and submit action taken in the matter at the earliest.

Sd/- D. Venu
Collector (CS), Peddapalli

Encl:(As Above)

To,
The Revenue Divisional Officer, Peddapalli to take necessary action.
Copy to the Tahsildars Ramagundum for favor of kind information.
Copy to V. Kishan Reddy Fair price shop dealer Shop no.3612041 Godavarikhani Ramagundum Mandal.

//Attested//
District Civil Supply Officer,
Peddapalli.

గోదావరిఖని/జనవరి 23(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల విభాగం పరిధిలో గోదావరిఖని, రామగుండం మండలానికి చెందిన ఎఫ్‌పీ షాప్ డీలర్ వి. కిషన్ రెడ్డి దాఖలు చేసిన ఆరోపణల పిటిషన్‌పై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) డి. వేణు ఆదేశాలు జారీ చేశారు. గోదావరిఖని మారుతీనగర్‌కు చెందిన వి. కిషన్ రెడ్డి, షాప్ నెం. 3612041 డీలర్‌గా వ్యవహరిస్తూ, సంధుపట్ల భవానీ ఫేర్ ప్రైస్ షాప్ డీలర్ (షాప్ నెం. 3612052)పై పలు అంశాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ 2025 అక్టోబర్ 10న జిల్లా అధికారులకు పిటిషన్ సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ పిటిషన్‌పై ప్రాథమిక పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం (సివిల్ సప్లైస్) నుంచి లెఫ్. నెం. జూ3/168/2025, తేదీ 19-11-2025తో అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం నియంత్రణ ఉత్తర్వులు2016 నిబంధనల ప్రకారం సరసమైన ధరల దుకాణాల డీలర్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారి నియామక అధికారిగా, క్రమశిక్షణా అధికారిగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి సంబంధిత అంశాన్ని అన్ని కోణాల నుంచి సమగ్రంగా పరిశీలించి, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విచారణలో భాగంగా ఆరోపణల నిజానిజాలను నిర్ధారించి, తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. అలాగే ఈ ఉత్తర్వుల ప్రతిని రామగుండం తహశీల్దార్‌కు సమాచారార్థం పంపించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం ద్వారా ఈ ఉత్తర్వులు ధృవీకరించబడ్డాయని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా, గోదావరిఖని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 18 ఐసీఓ పరిధిలోని ఎఫ్‌పీ షాప్‌లకు సంబంధించి పెద్దగా విమర్శలు లేకపోయినా, కేవలం ఒకే షాప్‌పై మాత్రమే వరుస ఆరోపణలు రావడం వెనుక అంతర్యేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో సదరు డీలర్ పొందిన సర్టిఫికెట్ అసలుదా, నకిలీదా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఓపెన్ సర్టిఫికెట్లు విచ్చలవిడిగా జారీ అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, ఇప్పుడు చర్చనీయాంశంగా మారిన ఈ సర్టిఫికెట్ మూలాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎందుకు కొంతకాలంగా నిరంతరం ఫిర్యాదులు, విచారణలు జరుగుతున్నాయో అర్థం కావడం లేదని, వ్యవస్థలో ఏదో తేడా ఉందన్న భావన రామగుండం నియోజకవర్గ ప్రజల్లో బలపడుతోంది. అయితే ఓపెన్ సర్టిఫికెట్లతో రేషన్ డీలర్ ను సంపాదించి ఎటువంటి అర్హతలు లేకున్నా రేషన్ షాప్ ను నిర్వహిస్తున్నారని రేషన్ డీలర్ కిషన్ రెడ్డి ఆరోపించారు. నిజంగా పదో తరగతి చదివి పాస్ అయి ఉంటే సదురు రేషన్ డీలర్ ను అధికారుల ముందు నేరుగా అందరి సమక్షంలో తెల్ల పేపర్లు చెప్పిన విధంగా రాసి చూపిస్తే అధికారులు ఎటువంటి శిక్ష విధించిన తను కట్టుబడి ఉంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీనికి అధికారులు సిద్ధమా ఆయన ప్రశ్నించారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి ఎటువంటి లోలోపాలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తం చేశారు.రేషన్ డీలర్ వ్యవస్థపై అనేక అనుమానాలు తలెత్తుతున్న ఈ సమయంలో, అధికారులు నిర్వహించే విచారణ ఫలితాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఎఫ్‌పీ షాప్‌ల నిర్వహణలో పారదర్శకత, నిబంధనల కట్టుబాటు ఉండేలా కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేస్తుండటంతో, ఈ వ్యవహారంపై వచ్చే తుది నివేదికే కీలకంగా మారనుందని స్థానిక వర్గాలు భావిస్తున్నాయి.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మహమ్మద్ రఫీక్...




ఉప్పల్/**ఆకాంక్ష జనవరి 23:** రామంతపూర్ గాంధీనగర్ టూ టీవీ కాలనీ మధ్యగల కొత్తగా వేస్తున్న రోడ్లు పరిశీలించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో దశాల వారీగా రామంతపూర్ డివిజన్ అన్ని పనులు పూర్తి అవుతాయని తెలియజేశారు సిసి రోడ్ నాణ్యత లేకుండా చూడాలని కాంట్రాక్టర్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫీక్ ఉప్పల్ నియోజక వర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకీల్ రమేష్ శ్రీనివాస్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో
## 411 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం..



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం ఆలయ ఆవరణలో వైభవంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన 411 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం మాట్లాడుతూ మాఘ పంచమి వసంత పంచమిగా ప్రసిద్ధమైందని, ఈ రోజున అమ్మవారిని పూజించటం ద్వారా జ్ఞాన ప్రాప్తి కలుగుతుందని అన్నారు. ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ శర్మ అర్చక బృందంతో కలిసి గణపతి, నవగ్రహ పూజలు, వేదమంత్రోచ్చారణలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయగా, నవగ్రహ హోమం, లలితా సహస్ర పారాయణం, మణిద్వీప వర్ణన నిర్వహించారు. నిత్య అన్నదాన సత్రంలో వేలాది భక్తులకు సామూహిక అన్నప్రసాదం పంపిణీ చేశారు. దేవాలయ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భద్రాచలం పట్టణ అభివృద్ధిని
## మాటలలో కాదు,చేతలలో చూపించాలి...
### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...



భద్రాచలం/**ఆకాంక్ష జనవరి 23:** భద్రాచలం రామాలయం అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించటాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ఐదు గ్రామ పంచాయతీల సంగతేమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఏపీ లోని కూటమి ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చించాలని అన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, బాసర నుండి భద్రాచలం రామాలయం వరకు గోదావరి సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన విడుదల చేసారు,కానీ ఇది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన లో భద్రాచలం తీవ్రంగా నష్టం పోయిందని, పట్టణానికి ఆనుకుని ఉన్న 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపడం ద్వారా భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని గోదావరి కరకట్టను ఎత్తుపెంచి ఇరు వైపులా పొడిగించేందుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఇంకా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, యు జ్యోతి, అజయ్ కుమార్,జీవనజ్యోతి, డి కనక శ్రీ, ఎస్ ఉపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ...



వెల్దుర్తి/**ఆకాంక్ష జనవరి 23:** పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేయి శ్యాంబాబు ఆదేశాల మేరకు, వెల్దుర్తి మండలంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెల్దుర్తి మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ ఆదేశాల నిమిత్తం ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ నివాసం నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రివర్యులు నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు ఐటి శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధన గట్టు వెంకటేశ్వర్లు, రత్నపల్లి ఆనంద్ యాదవ్, నరసాపురం ఎల్లరాజు, సర్ప రాజపురం కృష్ణ, హోటల్ శీను, నాయకంటి గిడ్డయ్య, నాయకంటి హరి, కరెంటు హరి, జ్యోతిరావు పూలే చైర్మన్ సూరి, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ రాజేష్, బింగి దొడ్డి వెంకటేష్, సుధాకర్ నాయుడు, ప్రేమ్ కుమార్, అబ్దుల్లా, శ్రీధర్, రత్నపల్లి నరేంద్రతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా లోకేష్ గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో
## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు...
### భక్తిశ్రద్ధలతో చిన్నారులచే అక్షర దిద్దించిన తల్లిదండ్రులు....



పెద్దపల్లిటౌన్ /**ఆకాంక్ష జనవరి 23:** చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినమైన శ్రీ పంచమి (మాఘ శుద్ధ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకుని, పెద్దపల్లిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం 'సామూహిక అక్షరాభ్యాస' మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సంప్రదాయ బద్ధంగా హిందూ సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన గణపతి మరియు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుడు సత్యనారాయణ మంత్రోచ్చారణల నడుమ,తల్లిదండ్రులు తమ పిల్లలను ఒడిలో కూర్చోబెట్టుకుని, పలకపై మరియు బియ్యంపై తొలి అక్షరాలను దిద్దించారు. రెండున్నర నుండి ఐదు సంవత్సరాల వయసు గల చిన్నారులు అక్షర లోకంలోకి అడుగుపెడుతూ అధికారిక విద్యకు శ్రీకారం చుట్టారు. ఇది పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు కలువల మల్లారెడ్డి, కాటం రవీందర్, కావేటి రాజగోపాల్, రాజేష్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## సుభాష్ చంద్రబోస్ కు
## ఘనంగా నివాళులర్పించిన కొత్త శ్రీనివాస్



మంథని/**ఆకాంక్ష జనవరి 23:**మంథని పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ విగ్రహానికి శిశు మందిర్ బాధ్యులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏ విధంగా వస్తది అనే కోణంలో ఆలోచించినా ప్రముఖులలో అగ్రగన్యుడు సుభాష్ చంద్రబోస్ అని, ఆంగ్లేయులు మన వద్ద ఎలాగైతే హింసాత్మకంగా ప్రవర్తిస్తున్నారు మనం కూడా అదే సాయుధ పోరాటం ద్వారానే కొట్లాడితే తప్ప స్వాతంత్రం రాదు అని ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థలు స్థాపించి ప్రతి మనిషి కూడా ఒక సైనికుడుగా మారాలని ప్రాణ త్యాగానికి వెనకకు పోవద్దని పిలుపునిచ్చాడు అని అన్నారు. మీరు రక్తాన్ని ఇవ్వండి నేను స్వాతంత్రాన్ని ఇస్తాను అని యువతలో దేశభక్తిని రగల్చిన మహనీయుడు ఇప్పటికీ అతని మరణం మిస్టరీగానే ఉందని అన్నారు.మంథనిలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే మంథనిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ అధ్యక్షురాలు కర్నె ప్రసూన, మాడిశెట్టి సురేందర్, రత్నప్రభ, రేణుక గొబ్బూరి, రాముడు, హరీష్,కిరణ్, రంగికమల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 23:** గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు 8 నుంచి 10 లక్షల మంది వరకు భక్తులు హాజరయ్యే అవకాశముందని అంచనా వేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ సుమారు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిందని, మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలు వెచ్చించామని వెల్లడించారు. భక్తుల వాహనాల పార్కింగ్ నుంచి దర్శనం అనంతరం తిరిగి వెళ్లే వరకు సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.జాతర నిర్వహణలో సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అదనపు కార్మికులను నియమించామని తెలిపారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే భక్తుల కోసం షవర్స్ ఏర్పాటు చేయడంతో పాటు మహిళలకు ప్రత్యేకంగా బట్టలు మార్చుకునే గదులు సిద్ధం చేశామని చెప్పారు. నాలుగు రోజుల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతామని, గజ ఈతగాళ్లను కూడా సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ప్రజలకు ఆధ్యాత్మిక శాంతిని అందించే కేంద్రంగా జాతర మరింత అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జాతర నిర్వహణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గోలివాడ ప్రాంతంలో కూడా సుమారు 3 కోట్ల రూపాయలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 5 నుంచి 6 లక్షల మందికి పైగా భక్తులు జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకుంటారని, గోదావరిఖని రెండో మేడారంగా పేరుగాంచిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జాతరలో భాగస్వామ్యం కావాలని, గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.జాతర పరిశీలన అనంతరం పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్, దేవదాయ శాఖ కమిషనర్, గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి...

### భ్రూణ హత్యలు ఆపేద్దాం ఆడపిల్లలను రక్షించుకుందాం....
### కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ బదావత్ సంతోష్....





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ భదావత్ సంతోష్ గారు వైద్యులకు మరియు ఆరోగ్య సిబ్బందికి సూచించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, పర్యవేక్షణ సిబ్బందికి, ఎం ఎల్ హెచ్ పి లకు, ఏ ఎన్ ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలోని 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి గుర్తించిన వారికి చికిత్స అందించడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కలిగించడం వలన అసాంక్రమిక వ్యాధుల దుష్ప్రభావాలను తగ్గించి మరణాలను అరికట్టగలమని తెలిపారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యే విధంగా ప్రసవ ప్రణాళిక తయారు చేయాలని, హై రిస్కు గర్భవతులకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని సురక్షిత మాతృత్వం పొందేలా కృషి చేయాలి అన్నారు. మాత శిశు మరణాలను అరికట్టాలని తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని , ఇటీవల ఎన్నికైన ప్రజాపతినిధుల సహకారం తీసుకుని విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి లింగ నిర్ధారణ పరీక్షల అరికట్టడం, భ్రూణ హత్యలు ఆపి, ఆడపిల్లలను సంరక్షించుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. తదనంతరం లింగ నిర్ధారణ నిషేధ చట్టం పోస్టర్లను ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ గారు ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ గురించి ప్రత్యేకంగా సమీక్షించారు. అనుకున్న ప్రగతి సాధించుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటారని క్షేత్రస్థాయి సిబ్బందికి వైద్యాధికారులకు సూచించారు.గర్భవతులకు చిన్నారులకు టీకాకరణ చేసిన తర్వాత యు- విన్ పోర్టల్ లో నమోదు చేయడం పై 14 సంవత్సరాల బాలికలకు ఫిబ్రవరి నెలలో ఇచ్చే హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమం పై శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ లక్ష్మణ్ ,డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ వసి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ,పర్యవేక్షకులు, ఎమ్మెల్యే హెచ్ పీ లు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, పిఎం జన్మన్ వైద్యాధికారులు మరియు ఇతర సిబ్బంది, డిపిఓ రేనయ్య, ఏపీవోలు విజయకుమార్ ,మల్లేష్, కొత్ర నిరంజన్, బాదం రాజేష్, డిడిఎం సందీప్, నవీన, వి సి సి ఎం దివ్య, యు విన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ,ఎఎన్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# రోజు రోజుకి తెలివి మీరుతున్న ఇసుక బకాసురులు....








భద్రాచలం/**ఆకాంక్ష జనవరి 23:** భూర్గంపహాడ్ మండలం సారపాక గోదావరి తీరంలో ఇసుక అరాచకం, ఊరిని ముంచేస్తున్న గజదొంగల దోపిడీ. ప్రకృతిని నమ్ముకున్న ప్రజలు ఒకవైపు.ప్రకృతిని పిండి కోట్లు సంపాదించాలనే ఇసుక రాబందులు మరొక వైపు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక గోదావరి బ్రిడ్జి ప్రాంతంలో ఇప్పుడు యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. అధికారులు అడ్డంకులు సృష్టించినా చట్టం కళ్ళు గప్పి కొత్త దారులు వేస్తూ గోదావరి తల్లి గొంతు కోస్తున్న అక్రమార్కుల తీరుపై స్థానిక ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. అధికారులు కంచె వేస్తే,దొంగలు దారి తీశారు.గతంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా అధికారులు సారపాక బ్రిడ్జి ప్రాంతంలో సిమెంట్ స్తంభాలు నాటి, ట్రెంచ్‌లు (గుంతలు) కొట్టిన విషయం మనందరికీ తెలిసిందే. కానీ, ఇసుక దొంగల తెగింపు ముందు ఆ అడ్డంకులు ఏపాటివి? నేషనల్ హైవే స్థలాన్ని ఆక్రమించి, పబ్లిక్‌గా కాటాలు ఏర్పాటు చేసి, వ్యాపార ముసుగులో చీకటి ధందాను నడిపిస్తున్నారు. సుందరయ్య నగర్ మీదుగా తాళ్లగూమ్మూరు వైపు ఎవరూ ఊహించని విధంగా గోదావరి ఒడ్డును ప్రొక్లైన్లతో తొలగించి, రాత్రికి రాత్రే కొత్త దారిని నిర్మించుకున్నారు.ఇది కేవలం దొంగ దారి కాదు. రేపు వచ్చే గోదావరి వరదలకు గ్రామాన్ని ముంచేసే మృత్యు ద్వారం అవుతుందని ప్రజలు అనుకుంటున్నారు.సహజ సిద్ధంగా ఉన్న గోదావరి గట్టును తొలగించడండ వల్ల వర్షాకాలంలో వరద నీరు నేరుగా గ్రామంలోకి చొచ్చుకు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం వరదలతో అల్లాడిపోయే పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి, ఒక వ్యక్తి తన స్వార్థం కోసం రోజుకు 2 లక్షల రూపాయల టార్గెట్‌తో ఈ అక్రమ దోపిడీకి తెరలేపాడు. రాత్రి వేళల్లో యంత్రాల సహాయంతో వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను లారీలకు ఎత్తి,ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.నిలదిస్తున్న ప్రజలు,అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద ఎత్తున గట్టును నరికేసి దారి తీయడం సాధ్యమా? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఈ గజదొంగలకు బలాన్నిస్తోంది. అందుకే ఇక అధికారుల కోసం వేచి చూడకుండా ప్రజలే పోలీస్ - ప్రజలే రెవిన్యూ అన్న నినాదంతో సారపాక యువత నడుం బిగించింది. అర్ధరాత్రి వేళల్లో ప్రాణాలకు తెగించి ఇసుక దొంగల అరాచకాలను వీడియోలు, ఫోటోల రూపంలో బంధించి ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు. కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అని స్థానికులు అంటున్నారు.ఇసుక మాఫియాను అదుపు చేయకపోతే ఊరు వరద ముంపుకు గురవుతుందని గ్రహించిన ప్రజలు,అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తామని త్వరలోనే భారీ ఎత్తున తరలివెళ్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గోదావరి గట్టును పునర్నిర్మించి, ఇసుక గజదొంగలను కఠినంగా శిక్షించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్థానికులు అంటున్నారు.

## క్రిష్ణగిరిలో మంత్రి నారా లోకేష్
## జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ...



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం క్రిష్ణగిరి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకుని క్రిష్ణగిరి మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వీ ప్రసాద్, పత్తికొండ మార్కెట్ యాడ్ చైర్మన్ నబి సాహెబ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దామోదర్ నాయుడు, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పరిగి సురేష్, ఆలా రఘు, సురేష్, లతీఫ్ అహ్మద్, బ్రహ్మయ్య, వెంకటేష్ గౌడ్, నరసింహులు, కురువ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా శ్రీ నారా లోకేష్ గారు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, విద్యా రంగం మరియు ఐటీ రంగాల్లో తీసుకుంటున్న సంస్కరణలు ప్రశంసనీయమని అన్నారు. యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్న నాయకుడిగా లోకేష్ గారి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహిస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ముగిశాయి.

## బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి...



మంథని/**ఆకాంక్ష జనవరి 23:** మంథని పట్టణంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ,జిల్లా ఇంచార్జ్ రాజమౌళి గౌడ్ , పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ,పెద్దపల్లి జిల్లా ఎన్నికల ఇంచార్జి కొయ్యల ఏమజి, మంథని ఎన్నికల కన్వీనర్ అర్జున్ రావు,మంథని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సత్య ప్రకాష్,బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణరెడ్డి, పాల్గొన్నారు.ఈ కార్యక్రమని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..మున్సిపల్ లో అని వార్డ్ లలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యలను ప్రజలు తెలియజేస్తు, అమలు కానీ దొంగ హామీలు, ప్రజల కు వివరించాలని అన్నారు.కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలు వివరిస్తూ అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలని, బడుగు బలహీన వర్గల అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్,ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్,ఎడ్ల సాగర్,కో కన్వీనర్ నాంపల్లి రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఒజ్జల మురళి,సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్,చిలువేరి సతీష్,బోయిని నారాయణ ,కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి,రాపాక శంకర్,విష్ణు. వేల్పుల సత్యం,మల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.ం

## అరైవ్ అలైవ్' కార్యక్రమంలో
## డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూలు టౌన్‌లోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమ నిబంధనలపై విస్తృతంగా వివరించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్టు ధరించి వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం మొత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని డ్రైవర్లకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో ఎంటీఓ ఆర్ఐ రాఘవరావు, డీసీఆర్బీ సీఐ ఉపేందర్ రావు, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, రోడ్డు రవాణా శాఖ జిల్లా అధికారి, ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో దాదాపు 70 మంది డ్రైవర్లు హాజరై రోడ్డు భద్రతపై విలువైన సూచనలు పొందారు.



## ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయిన రూపాయి విలువ
### అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ మరోసారి ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయింది.



అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ మరోసారి ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.91.99కి దిగజారింది. ఇటీవలి కాలంలో మన రూపాయి వరుసగా బలహీనపడుతోంది. జనవరి ప్రారంభం నుంచి దాదాపు 1.9 శాతం పడిపోయింది. ఇవాళ్టి మార్కెట్ వాల్యూ ప్రకారం ఒక్క అమెరికన్ డాలర్ పెడితే, మన డబ్బు రూ. 91.99లు వస్తాయన్నమాట. మరోవైపు స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. 769 పాయింట్ల నష్టంతో 81,537 వద్ద సెన్సెక్స్ ముగిసింది. 241 పాయింట్ల నష్టంతో 25,048 వద్ద నిఫ్టీ ముగిసింది.

## గాంధీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కార్యక్రమం...



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 23:** కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన గాంధీ ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం తొలగించాలని చూస్తోందని, ఈ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేస్తే మరో ఉద్యమాన్ని చేపడతామని నాయకులు బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకం కోట్లాది కుటుంబాలకు ఉపాధిని కల్పించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని, వలసలు తగ్గాయని తెలిపారు. గాంధీ పేరు ఈ పథకానికి ఆత్మలాంటిదని, దాన్ని తొలగించడం ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య,పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల సెక్రటరీ స్వాములపల్లి రమేష్, సార్ల కొల్ బాయ్ కనకయ్య, మండల యూత్ సెక్రటరీ యేనిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, ప్రజావిరోధి నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

## ఆధార్ లేని నిండు గర్భిణీ ఆవేదన...

### ఆధార్ లేకపోతే అమ్మను కాలేనా..?



తిమ్మాపూర్/**ఆకాంక్ష జనవరి 23:** పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలు తిరిగే వలస కుటుంబాల సమస్యలు తరతరాలుగా వెంటాడుతూనే ఉన్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామంలో ఇలాంటి కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. చిన్ననాటి నుంచే జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి చిన్నచిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాల్లో, అక్కడే పిల్లలు పుట్టినా అధికారికంగా జనన నమోదు జరగకపోవడంతో గుర్తింపు పత్రాలు లేక నేడు వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన 23 ఏండ్ల ఊబిది రేఖ ఇదే సమస్యకు ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె చిన్ననాటి నుంచే కుటుంబంతో కలిసి ఇతర రాష్ట్రాల్లో వలస జీవితం గడిపింది. ఈ క్రమంలో ఆమె పుట్టిన సమయంలో ఎక్కడా జనన నమోదు జరగలేదు. ఫలితంగా ఆధార్ కార్డు పొందడంలో జాప్యం జరిగింది. ఇప్పుడు రేఖ నిండు గర్భిణీగా ఉండగా, ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లిన ప్రతిసారీ ఆధార్ కార్డు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతోంది. ప్రస్తుతం కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో ఆధార్ కార్డు ఉంటేనే ప్రసూతి చేస్తామని వైద్యులు చెబుతున్నారని ఆమె తెలిపింది. ప్రైవేట్ దవాఖానలో డెలివరీ చేయించుకునే ఆర్థిక స్థోమత తమకు లేదని, అధికారులు తన పరిస్థితిని అర్థం చేసుకుని కనికరం చూపించాలని కోరుతోంది. ఆధార్ కార్డు ఇప్పించి తనకు గుర్తింపు కల్పించాలని వేడుకుంటోంది. ఆధార్ లేకపోతే తాను అమ్మను కాలేనేమో అన్న ఆవేదనతో ఆమె కన్నీటి పర్యంతమవుతోంది. వలస కుటుంబాల పిల్లల జనన నమోదు, గుర్తింపు పత్రాల కల్పనలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నిండు గర్భిణీ అయిన ఊబిది రేఖకు తక్షణమే ఆధార్ కార్డు జారీ చేసి, సురక్షిత ప్రసూతికి సహకరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేద మహిళ అంత్యక్రియలకు వెస్సో సహాయం...




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** రామోజు సత్యవతి(51), గృహిణి, రాజీవ్ శర్మ నగర్, విజయవాడ నివాసి, జనవరి 15న మృతి చెందారు. తల్లి అంత్యక్రియల ఖర్చులు భరించే స్థితిలో లేక వెస్సో ను సహాయం కోసం ఆశ్రయించాడు. వెస్సో ట్రస్టీలు స్పందించి, తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు సతీష్ కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సత్యవతి తీవ్రమైన మధుమేహంతో పాటు గ్యాంగ్రిన్ వ్యాధితో బాధపడుతూ ఉండగా, ఇటీవలే ఆమె రెండు కాళ్లు తొలగించాల్సి వచ్చింది. ఆమెకు మరింత చికిత్స కోసం సహాయం పొందేందుకు వడ్రంగి వృత్తిలో ఉన్న ఆమె అవివాహిత కుమారుడు సతీష్ (28) వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి దరఖాస్తు సమర్పించే ప్రక్రియలో ఉండగానే ఆమె మరణించారు. సతీష్ తండ్రి తాతారావు (55 పైబడి), వృత్తిరీత్యా కార్పెంటర్, రెండు సంవత్సరాల క్రితమే మృతి చెందారు. ఉపాధి నిమిత్తం ఆయన చాలా సంవత్సరాల క్రితమే తుని నుంచి విజయవాడకు వలస వచ్చారు. సతీష్‌కు లావణ్య(22) అనే ఓ అవివాహిత సోదరి కూడా ఉంది, ఆమె హైస్కూల్ చదువు మధ్యలోనే మానివేసింది. తల్లి చికిత్స కోసం తన పొదుపు మొత్తాన్ని ఖర్చు చేసిన సతీష్, గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న తల్లిని చూసుకునేందుకు పనికి కూడా వెళ్లలేకపోవడంతో, ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్యకార్యానికి మద్దతునిస్తున్న గౌరవదాతలు అందరకూ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

## 25 న మల్కాజిగిరి లో స్టార్ మా సీరియల్స్ తారల సందడి..!




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** స్టార్ మా 'పొదరిల్లు' జంట గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ హైదరాబాద్లో కనీవిని ఎరుగని టెలివిజన్ మహోత్సవం జనవరి 25 ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి హైదరాబాద్ లో మల్కాజిగిరిలో శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్, అనుటెక్స్ చౌరస్తా లో జరగనుంది. ఈ సందర్భంగా ఒకే వేదికపై తొలిసారి స్టార్ మా సీరియల్స్ తారల సందడి చేయనున్నారు. స్టార్ మా ఛానల్లో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ప్రముఖ సీరియల్ 'పొదరిల్లు' హీరోహీరోయిన్ వివాహ సందర్భంగా నిర్వహిస్తున్న గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్కు హైదరాబాద్ నగర ప్రజలను ఆహ్వానిస్తున్నారు. ఈ శుభసందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు, స్టార్ మా లో ప్రసారమవుతున్న అన్ని ప్రముఖ సీరియల్స్కు చెందిన నటీనటులు ఒకే వేదికపై తొలిసారి సందడి చేయనున్నారు. తమ అభిమాన హీరోహీరోయిన్లు ఆశీర్వదించడానికి, శుభాకాంక్షలు తెలపడానికి స్టార్ మా కుటుంబం మొత్తం ఈ వేడుకకు హాజరుకానుంది. ఇది కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదు..స్టార్ మా ప్రేక్షకులకు ఒక అరుదైన పండుగ!ఒకే చోట, ఒకే వేదికపై మీకు ఇష్టమైన అన్ని సీరియల్స్ తారలను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఇదే తొలిసారి. ఈ గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్లో అభిమానులతో కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని 'పొదరిల్లు' జంట ప్రత్యేకంగా హైదరాబాద్ ప్రజలను ఆహ్వానిస్తోంది. స్టార్ మా కుటుంబం మొత్తం ఒక్కటయ్యే ఈ మహా సంబరాన్ని మిస్ కాకండి!..మీ అభిమాన తారలతో కలిసి ఈ ఆనంద క్షణాలకు మీరు కూడా సాక్షులవ్వండి!

## బిఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టాలని చూస్తోన్న రేవంత్ ప్రభుత్వం...

### ఫోన్ ట్యాపింగ్ అనేది రాజకీయ ప్రేరేపిత కేసు: హరీష్ రావు..



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అనేది రాజకీయ ప్రేరేపిత కేసు అని విమర్శించారు. మమ్మల్ని వేధించిన అధికారులు రిటైర్ అయినా వదలబోమన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన అధికారులను వదిలేదే లేదని, సప్తసముద్రాల అవతల దాక్కున్నా పట్టుకుని వస్తామని, అధికారులు రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కాకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలన్నారు. రెండు రోజుల క్రితం ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే.ం

## ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. ఇది చట్టబద్ధమే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** తెలంగాణను దేశంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని మాజీ సిఎం కెసిఆర్ కృషి చేశారని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలవికాని హామీలు ఇచ్చి సిఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్సీలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. కేసులు పెడుతున్నా.. తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ నేతలు పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. రెండేళ్లుగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కెటిఆర్ కు సంబంధం లేదని, ఈ కేసుతో సంబంధం లేదని తమ పార్టీ నేతలను పిలిచి విచారణ చేయడాన్ని బిఆర్ఎస్ ఖండిస్తోందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. ఇది చట్టబద్ధమేనని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. దేశ భద్రత కోసం, ప్రజల రక్షణ కోసం ఫోన్ ట్యాపింగ్ చేస్తారని, స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధంగా ఉందని అన్నారు. మాజీ అధికారిగా చెప్తున్నా.. ట్యాపింగ్ నేరం కాదని పార్లమెంట్ సాక్షిగా దివంగత ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ చెప్పారని, ఫోన్ ట్యాపింగ్ అనేది దేశరక్షణ కోసం పోలీసులు గోప్యంగా చేసే కారక్రమం అని.. అన్నారు. స్వాతంత్ర్యం రాకముందే నుంచి ట్యాపింగ్ చట్టబద్ధంగా ఉందని.. చట్టబద్ధంగా జరుగుతున్న ట్యాపింగ్ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి బజారున పడేశారని ధ్వజమెత్తారు. ఎలా సమాచారం సేకరించారో అధికారులు ప్రధానికి, సిఎంకు, నేతలకు చెప్పరని, ట్యాపింగ్ అనేది పోలీసుల అంతర్గత వ్యవహారమని అన్నారు. అందులో భాగంగానే మొన్న హరీష్ రావును, ఇవాళ కెటిఆర్ ను వేధిస్తున్నారని, ట్యాపింగ్ తప్పు కాదని ఎన్నో సందర్భాల్లో రేవంత్ రెడ్డే చెప్పారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఏం చేయమంటే అది అధికారులు చేస్తున్నారని, రాజకీయ వికృత క్రీడకు, ప్రతిపక్షాలపై ప్రతీకారం తీర్చుకునేందుకు ట్యాపింగ్ వ్యవహారాన్ని వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వ్యక్తిత్వాన్ని హననం చేసినా.. రేవంత్ సర్కార్ దోపిడీని బయటపెడుతునే ఉంటామని సూచించారు. దేశ రక్షణ గురించి రేవంత్ రెడ్డికి ఏమైనా బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడల్లో భాగస్వాములైన అధికారులను మాత్రం వదిలేది లేదని హెచ్చరించారు. పోలీసులతో సంబంధం లేని శాఖలకు మంత్రులుగా పనిచేసిన కెటిఆర్, హరీష్ రావుకు ట్యాపింగ్ తో సంబంధం ఏంటీ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## కెసిఆర్ కుటుంబం తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తోంది అద్దంకి



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** తెలంగాణను దోచుకున్న దొంగలు.. బిఆర్ఎస్ నేతలు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలే కవిత దోచుకున్నారని, ఇప్పుడు కెసిఆర్, కెటిఆర్, హరీష్ లు చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు. మీ మీద వస్తున్న ఆరోపణలు నాటి హోం మంత్రిపై ఎందుకు రావడం లేదు? అని ప్రశ్నించారు. ఆనాడు మంత్రివర్గాన్ని ఒక డమ్మీ కేబినెట్ గా నడిపించారని, సిఎం రేవంత్ రెడ్డి కేబినెట్ పై అవాకులు.. చెవాకులు మాట్లాడితే ఊరుకోమని అద్దంకి హెచ్చరించారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని అన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. కక్ష సాధించాలంటే ప్రభుత్వానికి రెండేళ్లు ఆగాల్సిన పనిలేదని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## కెటిఆర్‌ను ఫోన్ ట్యాప్ చేసినందుకు పిలిచారా?

### లేక కెటిఆర్ ఫోన్ ట్యాప్ అయినందుకు పిలిచారా?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేంద్రమంత్రి బండి సంజయ్...



కరీంనగర్/**ఆకాంక్ష జనవరి 23:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఫోన్ ట్యాప్ చేసినందుకు పిలిచారా? లేక కెటిఆర్ ఫోన్ ట్యాప్ అయినందుకు పిలిచారా? అని ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సిరిసిల్ల కేంద్రంగా సాగిందని, ఫోన్ ట్యాపింగ్ ద్వారా వేల కోట్ల రూపాయల దందా సాగిందని ఆరోపణలు చేశారు. సినిమా హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి ఎలా లబ్ధిపొందారా తనకు తెలుసునన్నారు. అన్ని కేసుల్లో సిట్ విచారణలకు ముగింపు ఉంటుందని, ఫోన్ ట్యాపింగ్‌లో మాత్ర సీరియల్‌లా ముగింపు లేదని ఎద్దేవా చేశారు. సిట్ విచారణలో అధికారులకు ఎంత స్వేచ్ఛ ఇచ్చారనేది అనుమానంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ తీరుతో సిట్ అధికారులు బాధపడుతున్నారని, అసలు కెటిఆర్ ఎందుకు పిలిచారు? అని బండి ప్రశ్నించారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిచిందని, ఫోన్ ట్యాపింగ్ కీలక సూత్రధారి ప్రభాకర్‌రావుపై ఎప్పుడు చర్యలు తీసుకుంటున్నారని, విచారణలో సిట్ సాధించిందేంటి? అని అడిగారు. మాజీ సిఎం కెసిఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ అయిందని చెప్పారని, ట్యాపింగ్‌కి భయపడి ఓ ఏడాది పాటు హరీష్ ఫోన్ ఉపయోగించలేదన్నారు. కెసిఆర్ హయాంలో బిచ్చగాళ్లు కూడా వాట్సాప్ కాల్ మాట్లాడాల్సిన పరిస్థితి ఉండేదని, తనని కూడా విచారించి వాంగ్మూలం తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరవుతున్నారు. రెండో రోజుల క్రితం హరీష్ రావును సిట్ అధికారులు విచారించిన విషయం విధితమే.

## కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలపై నిషేధాన్ని ఎత్తివేత....

### తాజాగా కర్ణాటక హైకోర్ట్ ఆదేశాలు జారి...




బెంగళూరు/**ఆకాంక్ష జనవరి 23:** గతేడాది జూన్‌లో కర్ణాటకలో బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును తాజాగా కర్ణాటక హైకోర్టు పక్కన పెట్టింది. కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇందుకగానూ పలు నిబంధనలు కూడా అమలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. బైక్ ట్యాక్సీలను ఇకపై వాణిజ్య వాహనాలుగా పరిగణిస్తారు. బైక్ ట్యాక్సీలు ఉపయోగించేందుకు వాహన యజమానులు ముందుగా లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. అగ్రిగేటర్లు కూడా కొత్త దరఖాస్తు సమర్పించుకోవాలి. మరి కర్ణక నిషేధం తర్వాత బైక్ ట్యాక్సీలకు పూర్వ వైభవం వస్తుందో.. లేదో.. వేచి చూడల్సిందే.

## మంత్రి అనగాని సత్యప్రసాద్ సంస్కారం మరిచి మాట్లాడుతున్నారు..

### రెవెన్యూ వ్యవస్థ గురించి రెవెన్యూ మంత్రికి ఏమైనా తెలుసా?

### మాజీ మంత్రి పేర్ని నాని..



విజయవాడ **ఆకాంక్ష జనవరి 23:** ఏపి మంత్రి అనగాని సత్యప్రసాద్ సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని వైసిపి మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పై అవాకులు, చవాకులు పేల్చుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనగాని ఏపి మంత్రి కావడం మన ఖర్మ అని విమర్శించారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నారని, ఆ పాస్ పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ ఓపెన్ కావడం లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క పాస్ పుస్తకం అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్ పుస్తకాలు తీసుకుని కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నారని పేర్నినాని మండిపడ్డారు. రూ. 25 కోట్లు ఇస్తే పార్టీ మారతానని అనగాని సత్యప్రసాద్ అన్నారని, రూ.25 కోట్లు ఇవ్వడానికి ఆనాడు వైఎస్ జగన్ అంగీకరించలేదని తెలియజేశారు. రెవెన్యూ వ్యవస్థ గురించి రెవెన్యూ మంత్రికి ఏమైనా తెలుసా? అని ప్రశ్నించారు. తక్కెళ్ల పాడులో కూటమి ప్రభుత్వం మొదలు పెట్టిన సర్వే ఎందుకు కొనసాగించడం లేదు? అని.. రెండేళ్లలో ఎవరి సమస్య తీర్చారు? అని నిలదీశారు. వైఎస్ జగన్ చేపట్టిన భూసర్వేను మీరెందుకు ఫాలో అవుతున్నారు? అని జగన్ నిర్ణయాలు వాడుకుంటూ.. ఆయనపైనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ 6 వేల గ్రామాల్లో సమగ్ర భూసర్వే పూర్తి చేశారని, 6వేల గ్రామాల్లో సర్వే కోసం వాడిన ఎక్విప్ మెంట్ నే ఏపి సిఎం చంద్రబాబు నాయుడు వాడుతున్నారని పేర్ని నాని దుయ్యబట్టారు

## జనవరి 28 న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా....

### 100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ..



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 23:** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు లిఅపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫారసీ , బీ ఫార్మసీ ఎం.ఫార్మసీ, మరియు ఏదైనీ డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది . రూ.12,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు రఘుపతి, ( 8247656356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు విద్యార్థతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,వద్ద నేరుగా జనవరి 28,2026 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

## కొండాపూర్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, CMRF చెక్కులు పంపిణీ...

### పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి..




జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 23:** మహబూబ్‌నగర్ జిల్లా కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రొసీడింగ్స్ పత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నవాబ్‌పేట్ మండల కేంద్రానికి చెందిన కొండాపూర్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌తో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రాధాన్యంగా అమలు చేస్తోందన్నారు.




అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించాలనే సంకల్పంతో, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని తెలిపారు. అలాగే అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక బలమైన అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్య సమయంలో ఆర్థిక భారంతో ఇబ్బంది పడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యమని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ 4వ వార్డు సభ్యురాలు ఎన్. అంబికతో పాటు మరో ముగ్గురు నాయకులు అధికారికంగా చేరారు. ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతోందని, అభివృద్ధి, సంక్షేమమే తమ అజెండా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



పెద్దపల్లిటౌన్/**ఆకాంక్ష జనవరి 23:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్ నేతృత్వంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత సాహసోపేతమైన, ప్రభావవంతమైన నాయకుడని కొనియాడారు. "మీరు నాకు రక్తాన్ని ఇవ్వండిడ నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను" అనే నినాదంతో దేశ యువతలో అగ్నిజ్వాలలాంటి దేశభక్తిని రగిలించిన మహానుభావుడు నేతాజీ అని గుర్తు చేశారు. గాంధీజీ నేతృత్వంలోని అహింసావాద పోరాటానికి భిన్నంగా, సాయుధ పోరాటం ద్వారా కూడా స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి ఆ దిశగా అడుగులు వేసిన ధీరుడని తెలిపారు. నేతాజీ రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనా,సిద్ధాంతపరమైన అభిప్రాయ భేదాల కారణంగా ఆ పదవికి రాజీనామా చేసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించారని వివరించారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధింపబడినా, తన లక్ష్యాన్ని వదలకుండా పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధాన్ని ఆంగ్లేయులను ఎదుర్కొనే సువర్ణావకాశంగా మలచుకుని రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించి, జపాన్ సహకారంతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సింగపూర్ కేంద్రంగా ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటానికి అంతర్జాతీయ మద్దతు కూడగట్టారని గుర్తు చేశారు. నేతాజీ మరణం ఇప్పటికీ వివాదాస్పదమేనని, 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారని అధికారికంగా ప్రకటించినప్పటికీ, ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతంలోకి వెళ్లారన్న నమ్మకం ఇప్పటికీ ప్రజల్లో ఉందని నాయకులు పేర్కొన్నారు. నేటి యువత నేతాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని, ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచ్ వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, కార్యదర్శి శివంగరి సతీష్, పోల్సాని సంపత్‌రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వోల్ల తిరుపతి, మౌటం నర్సింగం, కర్ణాకర్, వినోద్, ఎరోళ్ళ శ్రీకాంత్, మోర మనోహర్, రాజాం మహంత కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, పిట్టా వినయ్, గాధసి సతీష్, మంథని కృష్ణ, పోగుల రాజు, సోడా బాబు, ఆనందరావు, సంపత్, రాజేష్, వేణు, రమేష్, మధుకర్, హరీష్, అంజి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నేతాజీకి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యా సంస్థల్లో అక్షరాభ్యాస సందడి...

ఘనంగా వసంత పంచమి వేడుకలు...

సామూహిక సరస్వతి పూజ..



పెద్దపల్లిటౌన్/**ఆకాంక్ష జనవరి 23:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ ప్రాంగణంలో సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్య, జ్ఞానం, కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతి మాత ఆశీస్సులు విద్యార్థులపై ఉండాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సరస్వతి పూజను శ్రీ ప్రవీణ్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సభ్యులు అల్లెంకి శ్రీనివాస్, రజినీ దేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వసంత పంచమి వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రైమరీ, యూకేజీ విద్యార్థులు భక్తి నృత్యాలతో అలరించగా, ఎనిమిదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ శాస్త్రీయ నృత్యం ప్రేక్షకుల ప్రశంసలను పొందింది. ఈ సందర్భంగా సరస్వతి మాత గుడిలో పూజారి చేత తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలిచింది. చిన్నారుల విద్యా జీవితానికి ఇది శుభారంభమని భావిస్తూ అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు.వసంత పంచమి వేడుకలు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు గాయత్రీ విద్యా సంస్థలు ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పాయని పాల్గొన్న తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం చివరలో సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులుగా, విజ్ఞానంలో ముందుకు సాగాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి...



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్‌లో మహానేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. మోహన్ కిషోర్ రెడ్డి, 2వ ఎస్ఐ ఆంజనేయులు, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఏ. ఆనంద్ పాల్గొని నేతాజీకి నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శప్రాయం అని అన్నారు. ఆయన క్రమశిక్షణ, దేశభక్తి, త్యాగస్ఫూర్తిని యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు."నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛనిస్తాను" అన్న నేతాజీ పిలుపు ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి జ్వాలను రగిలించిందని వారు గుర్తు చేశారు. నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ హితానికి, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యా సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్న, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సురేంద్ర యాదవ్, నాయకులు అయ్య స్వామి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శారద విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు...



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని శారద విద్యానికేతన్ స్కూల్లో వసంత పంచమి సందర్భంగా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యకు ఆదిదేవత అయిన సరస్వతి దేవి ఆశీస్సులు పొందే ఈ పర్వదినాన్ని స్కూల్ యాజమాన్యం భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి విద్యారంభానికి శుభారంభం చేశారు. వసంత పంచమి విశిష్టత,విద్య ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువలను స్కూల్ మేనేజ్మెంట్ విద్యార్థులకు వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు దేవతల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సరస్వతి దేవిగా మనస్విని, లక్ష్మీదేవిగా మల్లికా, వినాయకుడిగా నరేంద్ర పాల్గొని అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభ చేకూర్చారు.విద్యతో పాటు సంస్కృతి పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా ఈ వేడుకలు నిర్వహించారని పలువురు అభినందించారు. మొత్తంగా వెల్దుర్తి శారద విద్యానికేతన్ స్కూల్లో నిర్వహించిన వసంత పంచమి వేడుకలు విద్య, భక్తి, సంస్కృతి సమ్మేళనంగా నిలిచాయి.ం

## ల్యాబ్ టెక్నీషియన్స్ అవుట్‌సోర్సింగ్ విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** ల్యాబ్ టెక్నీషియన్స్ అవుట్‌సోర్సింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోరూపొందించిన క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సంతోష్ , ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఫసియోద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసాచారి, అధ్యక్షులు ఏఆర్జీ వర్మ,వైస్ ప్రెసిడెంట్ అనురాధ, ప్రధాన కార్యదర్శి సైదులు, సభ్యులు సునీత, శశిరేఖ,శివ,రాము, వరుణ్, సురేష్, శివమ్మ, కృష్ణ,బంగారి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు...



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండల కేంద్రంలో యువ నాయకుడు ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తిలోని తెలుగుదేశం పార్టీ శంకర్ రెడ్డి కార్యాలయంలో నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని కోరారు.ఈ వేడుకల్లో మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి, రామల్లకోట ఆచారి, రామస్వామి అయ్యా, పుల్లగుమ్మి వెంకటేశ్వర రెడ్డి, గుంటుపల్లి వెంకటరాముడు, రాఘవేంద్ర, సూరి, రాంబాబు, కిరణ్, సతీష్, ముల్లా బషీర్, మంగలి మౌలాలి, సిటీ ఆటో యూనియన్ సభ్యులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శంకర్ రెడ్డి కార్యాలయం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని ఉత్సాహభరితంగా మారింది.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలి...

భ్రూణ హత్యలు ఆపిడ ఆడపిల్లలను రక్షించుకుందాం : కలెక్టర్ భదావత్ సంతోష్..





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించే దిశగా క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ భదావత్ సంతోష్ వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, గుర్తించిన వారికి వెంటనే చికిత్స అందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి పై అవగాహన కల్పించాలన్నారు. ఇలా చేయడం ద్వారా అసంక్రమిక వ్యాధుల దుష్ప్రభావాలను తగ్గించి మరణాలను అరికట్టవచ్చని తెలిపారు.ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేలా ప్రసవ ప్రణాళిక రూపొందించాలని, హై రిస్క్ గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సురక్షిత మాతృత్వం అందేలా కృషి చేయాలని సూచించారు. మాతాశిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటీవల ఎన్నికైన ప్రజాప్రతినిధుల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టి, భ్రూణ హత్యలను నిలిపివేసి, ఆడపిల్లలను సంరక్షించుకోవాలనే సందేశాన్ని గ్రామస్థాయిలో బలంగా తీసుకెళ్లాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ నిషేధ చట్టానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఆరోగ్య ఉపకేంద్రాల వారిగా అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోతే కఠిన చర్యలు తప్పవని క్షేత్రస్థాయి సిబ్బంది, వైద్యాధికారులకు హెచ్చరించారు. గర్భవతులు, చిన్నారులకు టీకాకరణ చేసిన వెంటనే యు-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్న అంశంపై, అలాగే ఫిబ్రవరి నెలలో 14 సంవత్సరాల బాలికలకు నిర్వహించనున్న హెచ్‌పివి వాక్సినేషన్ కార్యక్రమంపై శ్రవణదృశ్య మాధ్యమం ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ వసి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆర్‌బీఎస్‌కే, పీఎం జన్మన్ వైద్యాధికారులు, డీపీఓ రేనయ్య, ఏపీవోలు విజయకుమార్, మల్లేష్, కొత్ర నిరంజన్, బాదం రాజేష్, డీడీఎం సందీప్, నవీన్, వీసీసీఎం దివ్య, యు-విన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఏఎన్ఎంలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం...

సురక్షిత ప్రయాణంపై పోలీసుల విస్తృత అవగాహన...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 23:** రోడ్డు ప్రమాదాల నియంత్రణ, వాహనదారుల ప్రాణాల రక్షణ, సురక్షితమైన ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా గోదావరిఖనిలో శుక్రవారం విస్తృత స్థాయి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు రమేష్, అనూష, మనోహర్‌లు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని పట్టణంలోని తిలక్‌నగర్, రమేశ్‌నగర్, టాక్సీ అడ్డా, డీసీఎం అడ్డా సహా రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ అధికారులు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర ఫోర్‌వీలర్ వాహనాలు నడిపేవారు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదరహిత సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు తెలిపారు. సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రతి వాహనదారుడి వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ఈ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో సంబంధిత పోలీస్ అధికారులు, వాహనదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సురక్షిత ప్రయాణంపై అవగాహనను పెంపొందించుకున్నారు.

# ప్రకృతిని ప్రతి ఒక్కరు ఆరాధించాలి....

నిత్యజీవితంలో నడక,యోగ, పౌష్టికాహారం తప్పనిసరి...

అత్యవసర సమయంలో అలోపతి వైద్యమే మేలు..

ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి.





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** తెలంగాణ ప్రభుత్వ యోగ అధ్యయన పరిషత్ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వయోమిత్ర నేచురోపతి మరియు యోగాపై అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆరాధించాలని, ప్రకృతి వైద్యాన్ని జీవనశైలిలో అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సాధారణ చిరు వ్యాధులకు అలోపతి వైద్యం తరచుగా ఉపయోగించరాదని, అత్యవసర పరిస్థితుల్లో తప్పనిసరిగా అలోపతి వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రకృతి,యోగ పద్ధతి ద్వారా రోగాలు నివారణకు మార్గాలు ఆలోచించాలని,పౌష్టిక ఆహారం ప్రతిరోజు భుజించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యూట్రీషియన్,మినరల్స్ వంటి వాటితో చికిత్స చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేచురోపతి వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం మనం తీసుకుంటున్న జంక్ ఫుడ్ వల్ల రోగాలు పెరుగుతున్నాయని బయటి పదార్థాలు తినకుండా ప్రకృతి నుండి లభించే చిరుధాన్యాలను వాడాలని అన్నారు. నిత్యజీవితంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైన ప్రకృతి వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఈ శిబిరంలో 228 మంది రోగులకు ప్రకృతి, ఆక్యుప్రెషర్ వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్. డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సురేష్,డాక్టర్ శభాజు మాలిక్ ,డాక్టర్ శ్రీలత, ఆయుర్వేద ఫార్మసిస్ట్ మురళీకృష్ణ గౌడ్,యోగా శిక్షకులు శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిక్షకులు అరుణమ్మ,జహంగీర్ బాబా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పోరాడాలి....

పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి..



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అధైర్యానికి తావివ్వకుండా ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి పోరాడాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలే తమ అసలైన బలం అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత పార్టీ కార్యకర్తలదేనని ఆమె స్పష్టం చేశారు. పత్తికొండ పట్టణంలోని గోపాల్ ప్లాజా నందు నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమావేశం ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రీజినల్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా పార్లమెంటు పరిశీలకులు, మాజీ ఎంపీ బుట్టా రేణుక, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర సీఈసి సభ్యులు ఎస్. రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణం కార్యకర్తలేనని, వారి త్యాగాలు, పోరాటాలే పార్టీకి అసలైన మూలధనమని పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేసేలా ప్రణాళికబద్ధంగా పని చేయాలని, ఇంటింటా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీని ప్రజల మధ్య మరింత బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆమె విమర్శించారు. అక్రమ కేసులు, బెదిరింపులు, పోలీసు వేధింపులు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎప్పుడూ తలవంచాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పార్టీ అగ్రనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. కార్యకర్తల రక్షణే పార్టీ ప్రథమ కర్తవ్యమని, రానున్న ఎన్నికలు కార్యకర్తల గౌరవం, హక్కుల కోసం జరిగే పోరాటమని పేర్కొన్నారు. అందరూ ఏకతాటిపై నిలబడి విజయం సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పత్తికొండ నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గోడపత్రిక ఆవిష్కరణ....




నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 23:** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంగనూర్ స్కూలు కాంప్లెక్స్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి.పీ.యు.ఎస్) నూతన సంవత్సర గోడపత్రికను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంగనూర్ స్కూలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి. నరసింహ గోడపత్రికను పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి.పీ.యు.ఎస్ మండల అధ్యక్షులు బి. హరికృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందించే దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేయడంతో పాటు ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.పీ.యు.ఎస్ మండల కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డితో పాటు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటేష్, నరేందర్ సింగ్, శ్రీను, వరమ్మ, కళ్యాణి, సుష్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భువన గాయత్రి ఆలయంలో వార్షికోత్సవం, వసంత పంచమి ఘనంగా నిర్వహణ....

యజ్ఞము, అన్నదాన కార్యక్రమాల్లో భారీగా పాల్గొన్న భక్తులు....



వెల్దుర్తి/**ఆకాంక్ష జనవరి 23:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం అయిన వెల్దుర్తి మండల పరిధిలోని నేషనల్ హైవే44 సమీపంలో వెలసి ఉన్న శ్రీ భువన గాయత్రి మాత ఆలయంలో వార్షికోత్సవం మరియు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని యజ్ఞము, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు శ్రీ భువన గాయత్రి మాత పీఠాధిపతి బాలకృష్ణ స్వామి ఆచారి ఆధ్వర్యం వహించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన గాయత్రి ఉపాసకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు లక్ష్మీ సరోజ, హరిసింహనాయుడు, జూలకంటి రఘునాథ్ రెడ్డి, ఐరన్ షాప్ రాము, రమణాచలం, హరినాథ్, రమణ, గురుస్వామి రామాంజినేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.యజ్ఞానంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులందరూ భువన గాయత్రి మాత ఆశీస్సులు పొందుతూ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com